AL - HiLaL

# నెలవంక

హిజ్రీ శకం 1433 హిజ్రీ

Vol 9, Issue: 72 October - 2012 nelavankaonline.com

مجلة الهلال (باللغة التلغوية) - ملحق مجلة البشرى




جمعية النجاة الخيرية

IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE

2012.indd 1 10/9/12 12:28 PM





అనంత కరుణామయుడు అపార కృపా సాగరుడయిన అల్లాహ్ పేరుతో





## పరిశుద్ధమయినవి


"మరియు ఆయనే (అల్లాహ్) పందిళ్ళపై ఎక్కించబడే తోటలను, పందిళ్ళపై ఎక్కించబడని తోటలను, ఖర్జూర చెట్లను, పంటపొలాలను సృజించినవాడు. వాటి ద్వారా రకరకాల ఆహార వస్తువులు లభ్యమవుతాయి. జైతూన్ (ఆలివ్), దానిమ్మ వృక్షాలను కూడా సృజించాడు. వాటిలో కొన్ని పరస్పరం పోలి ఉన్నాయి. మరికొన్ని పోలి ఉండవు. వాటన్నింటి పండ్లు పండినప్పుడు వాటిని తినండి. పంట కోసే రోజున తప్పనిసరిగా చెల్లించ వలసిన దాని హక్కును చెల్లించండి. మితిమీరకండి. మితిమీరేవారిని అల్లాహ్ ఎట్టి పరిస్థితిలోనూ ఇష్ట పడడు". (అల్ అన్‌ఆమ్: 141)





ఆ ప్రవక్త (ముహమ్మద్-స) పరిశుద్ధమైన వస్తువులను ధర్మ సమ్మతంగా ప్రకటిస్తాడు. అశుద్ధమైన వాటిని నిషిద్ధంగా ఖరారు చేస్తాడు. వారిపై ఉన్న బరువులను దించుతాడు. వారికి వేయబడి ఉన్న సంకెళ్ళను (విప్పుతాడు). కనుక ఎవరు ఈ ప్రవక్తను విశ్వసించి, అతనికి ఆదరుగా నిలుస్తారో, తోడ్పాటునందిస్తారో, ఇంకా అతనితోపాటు పంపబడిన జ్యోతిని అనుసరిస్తారో వారే నిజమైన విజేతలు".
(దివ్య ఖుర్‌ఆన్- 7: 157)





## అపరిశుద్ధమయినవి





సామాజిక, సాంస్కృతిక, సందేశాత్మక మాస పత్రిక

AL-HiLaL
# నెలవంక
మాస పత్రిక

(AL-HILAL MONTHLY)

Vol 9, ISSUE: 72
October - 2012

CHIEF PATRON
Muhammad Ismail Ansari

GENERAL SUPERVISION
Khalid Al-Sab'a

EDITOR
Syed Abdus Salam Omeri

ASSOCIATE EDITOR
Sk. Habeebur Rahman Jamaee

EDITORIAL BOARD
Sk. Abdus Salam Omeri
Sk. MOHAMMED SALEEM JAMAEE
Sk. Muhammad Bilal

PHONE
Syed Abdus Salam Omeri
97266676

FAX
22400057

P.O.BOX: 1613
SAFAT-13017, KUWAIT

PUBLISHED BY
IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE
جمعية النجاة الخيرية
Islam Presentation Committee
Kuwait
www.ipc.org.kw

مؤسسة زخرف للدعاية والإعلان
Zukhruf Advertising Agency
www.zukhruf.net


## ఈ సంచికలో....



సంస్కారం - సాత్వికం



ఏసు (అ) బోధనలలో దేవుడు ఎవరు?



స్ఫూర్తి – సమయస్ఫూర్తి

పుడమిపై పాదం మోపినవారందరిలోకెల్లా పురుషోత్తములు దైవ ప్రవక్తలు. దైవప్రవక్తల్లోకెల్లా అగ్రజుడు ఆయన. ఆయన సత్య ధార్మిన్ని సంపూర్ణంగా అందించాడు. ఒక సత్సమాజాన్ని స్థాపించాడు. ఒక జాతిని పునర్నిర్మించాడు. ఒక పరిపూర్ణ నైతిక నియమావళిని రూపొందించాడు. అసంఖ్యాకమయిన సాంఘిక, రాజకీయ సంస్కరణలకు నాంది వేశాడు. తన బోధనలను ఆచరించడానికి, వాటిని సమస్త మానవాళికి అందజేయడానికి ఒక శక్తివంతమయిన క్రియాశీల సమాజాన్ని స్థాపించాడు. మానవ ఆలోచన ఆచరణా పరిధులన్నింటినీ భావి కాలాన్నంతటికీ వర్తించేలా తీర్చిదిద్దాడు. ఆ మహాత్ముని పేరే

**ముహమ్మద్**

(సల్లల్లాహు అలైహి వసల్లం)




| | | | |
|---|---|---|---|
| సంస్కారం – సాత్వికం | 2 | కవితా కుసుమాలు | 12 |
| పౌరుషం | 3 | ప్రముఖ హదీసువేత్తలు | 14 |
| ఏసు బోధనలలో దేవుడు ఎవరు? | 4 | ఇస్లాం,ముస్లింల గురించి అవగాహన– 2 | 16 |
| అబ్రహా (ఏనుగు వాళ్ళ గాథ) | 6 | ఐపిసి వార్తలు | 18 |
| మన సుగంధ ద్రవ్యాలుభేష్! | 8 | ప్రథమ ఖలీఫా హజ్రత్ అబూ బకర్ (ర) | 20 |
| ఇల్లు ఆనందాల హరివిల్లవ్వాలంటే... | 11 | స్ఫూర్తి–సమయస్ఫూర్తి | 22 |
| | | నెలవంక ఉత్తరాలు | 24 |


ما نفرق بين أحد من رسله - الغيرة و ما يتعلق بها - أصحاب الفيل - فوائد بعض المأكولات - كيف تسعدين بحياتك - من المعبود في أقوال عيسي عليه السلام؟ - ساحة الأدب و الشعر - أئمة الحديث - معنى الاسلام والمسلم - أخبار اللجنة - سيرة أبي بكر رضي الله عنه - وضع الشيء في محله - رسائل الهلال

- సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉమ్రీ




మానవ చరిత్రలో సదా అత్యధిక శాతం ప్రజలు మత ధర్మాన్ని నమ్మేవారుగా కనబడతారు. ఈ కారణంగానే ఖుర్‌ఆన్ మనిషిలోని మనసులోన గూడు కట్టుకుని ఉండే ఈ భావం గురించి ఇలా తెలియజేస్తుంది: **"అల్లాహ్ మానవులను ఏ స్వభావంపై పుట్టించాడో ఆ స్వభావంపైనే (ఉండండి)".**(అర్రూమ్:30) అంటే – మనిషి సృజన దేవుని ఏకత్వ భావనపైనే జరిగింది. అతని అసలు నైజంలో కూడా దేవుని ఏకత్వం వేళ్ళూనుకుని ఉంటుంది. అన్ని మతధర్మాలు కూడా ఇతర విషయాల్లో విభేదించినా ఈ ఒక్క మౌలిక విషయంలో ఏకీభవించడం మనం చూస్తాము. ఈ మౌలిక సత్యాన్నే అవి అన్నింటికీ ఆధారభూతంగా పేర్కొనడం కూడా మనం గమనించగలము. కాకపోతే మనిషి పుట్టిన తర్వాత కాలానికనుగుణంగా పరిస్థితుల, పరిసరాల ప్రభావానికి, ప్రలోభానికి లోనవుతాడు. అతను కళ్ళు తెరిచిన సమాజం కుళ్ళు అతన్ని సహజ ధర్మం వైపునకు పోనివ్వదు. అరిషడ్వర్గాలకు బానిసలైన వారి చేతిలో పడి మార్గభ్రష్టతకు గురవుతాడు. **'సత్యం ఒక్కోసారి కటువుగానే ఉంటుంది. యదార్థవాదం లోక విరోధం అవుతుంది'** అన్నట్టు అతడు అవిశ్వాస స్థితిలోనే ఉండిపోతుంటాడు. ఈ సందర్భంగా మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారి మాట గమనించ దగ్గది: **"ప్రతి శిశువు తన సహజ ధర్మంపైనే పుడుతుంది. కాని దాని తల్లిదండ్రులు దాన్ని యూదునిగానో, క్రైస్తవుగానో, మజూసీగానో మార్చి వేస్తారు".** (బుఖారీ)

అలా గాడి తప్పిన మనిషిలో అసహజ అలోచనలు, అసభ్య ప్రేలాపనలు చోటు చేసుకుంటాయి. తన అభిమతమే సరైనదిగా భావించి, ఇతరుల దృక్పథాన్ని దోషపూరితమయినదిగా తల పోస్తాడు. తన అభిమతానికనుగుణంగా తాను ఎదుర్కొన్న కొన్ని అనుభవాలు, కనుగొన్న కొన్ని అధారాలను పదే పదే ఉదాహరిస్తూ అదే సర్వస్వం అనుకుంటాడు. అలా ప్రతి ముఠా వారు తామెన్నుకున్న పద్ధతే సత్యబద్ధమైనదనే అపోహకు లోనవుతారు. ఇదే విషయాన్ని ఖుర్‌ఆన్ ఇలా పేర్కొంటుంది:
**"వారు తమ ధర్మాన్ని ముక్కలు చెక్కలు చేసేశారు.వారు సయితం విభిన్న ముఠాలుగా చీలిపోయారు. ప్రతి ముఠా తన దగ్గర ఉన్న దానితోనే తెగ సంబర పడిపోతోంది".** (అర్ రూమ్: 32)

**అసలే మనుష్యులు దుర్బలులు**
**అందులో చచ్చేటన్ని చీలికలా?**
**అసలే ఈ లోకం ఇరుకు**
**అందులో ఇన్నిన్ని ఎల్లలా?**

ఇస్లాం ఓ సార్వజనీన ధర్మం. అది సార్వకాలికం. ఆది మానవుడయిన ప్రవక్త ఆదం (అ) మొదలు అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వరకు ప్రవక్తలందరూ తీసుకొచ్చిన ఏకైక జీవన సంవిధానం. అది మనిషి తన, మాన, ధన, మనోభావాలను గౌరవిస్తోంది. అడుగడుగునా వాటిని కాపాడే కట్టుదిట్టమయిన చర్యలు చేపడుతోంది. గత ప్రవక్తల సంప్రదాయాన్ని, వారి జీవన సంవిధానాన్ని, వారి ప్రబోధనల్ని ధృవీకరించే గ్రంథంగా, వాటి బోధనా సారాంశాన్ని సంరక్షించే గ్రంథంగా ఖుర్‌ఆన్‌ను పేర్కొనడం జరిగింది: **"మేము నీ వైపునకు ఈ గ్రంథాన్ని సత్య సమేతంగా అవతరింపజేశాము. అది తనకన్నా ముందు వచ్చిన గ్రంథాలను సత్యమని ధృవీకరిస్తుంది. వాటిని పరిరక్షిస్తుంది. కాబట్టి నువ్వు వారి పరస్పర వ్యవహారాలపై అల్లాహ్ అవతరింపజేసిన ఈ గ్రంథాని కనుగుణంగానే తీర్పు చెయ్యి".** (అల్ మాయిదా: 48)

అంటే ఖుర్‌ఆన్ గత దైవ గ్రంథాల్ని, దైవప్రవక్తల్ని ధృవీకరించడమే కాక వాటిని విశ్వసించమని, గౌరవించమని మానవాళికి పిలుపునిస్తోంది. అయితే గత సముదాయాలకు చెందిన యూద క్రైస్తవ ప్రజలు ప్రవక్తల పట్ల చాలా అమానుషంగా ప్రవర్తించారు. ప్రవక్త నూహ్, ప్రవక లూత్, ప్రవక్త యాకూబ్ కుమారుడయిన యహూదా, ప్రవక్త దావూద్, ప్రవక్త సులైమాన్, ప్రవక్త యూసుఫ్, ప్రవక్త ఉజైర్, ప్రవక్త ఈసా (అలైహిముస్సలాతు వస్సలామ్)పై లేనిపోని అభాండాలు మోపి వారి పరమ పవిత్ర జీవితాల్ని, వ్యక్తిత్వాల్ని అనుమానాస్పదంగా చిత్రీకరించి, అట్టి వ్యర్థ కథనాలను తాము పరిశుద్ధంగా భావించే గ్రంథాలలోనే చోటు కల్పించారు. అంతటితో సరిపెట్టుకోలేదు. 1980లో డెన్మార్క్‌లో **'ఏసుక్రీస్తు లెంగిక జీవితం'** (ది సెక్స్ లైఫ్ ఆఫ్ జీసెస్ క్రైస్ట్) అను అసభ్య చిత్రాన్ని విడుదల చేశారు. 1988లోనయితే మరీ బరి తెగించి **'క్రీస్తు అంతిమ శోధన'** (ది లాస్ట్ టెంపటేషన్ ఆఫ్ క్రైస్ట్) అను మరో చిత్రాన్ని విడుదల చేశారు. అది అశ్లీలతకు, అసభ్యతకు పరాకాష్ఠ. ఆ చిత్ర దర్శకుడు మార్టిన్ అపర కాథలిక్కట. తర్వాత ఏసును స్త్రీ రూపంలో శిలువపైబెట్టి, న్యూయార్క్‌లోని అతి పెద్ద చర్చీ అయిన సెయింట్ జాన్స్‌లో ప్రదర్శన ఇవ్వబడింది! 1984లో నార్త్ కెరోనాలిలో మొట్టమొదటి నగ్న వ్యక్తుల సమావేశంలో ఏసు బొమ్మను కూడా నగ్నంగానే ఉంచి ఆరాధించారు. అలాగే 1998లో టెర్రాస్స్ మెక్సల్లీ వేయించిన కార్పస్ క్రిస్టి అను నాటకంలో ఏసు వంటి మహాత్ముణ్ని స్వలింగ సంపర్కునిగా చిత్రికరించడం జరిగింది. ఇటువంటి చిత్రాలను, భావాలను ముస్లిం దేశాలు మొత్తం బాన్ చేశాయి. నేటికి అటువంటి సంఘటనల్ని అత్యంత వ్యధతో ప్రతిఘటిస్తూనే ఉన్నాయి.

దైవంచే ఎన్నుకోబడిన ప్రవక్తల విషయంలో నాడే కాదు నేడు సయితం కార్టూన్‌లు గీసి, చిత్రాలు తీసి వారు అవలంబిస్తున్న విధానం దారుణం. అయితే అంతిమ దైవగ్రంథం ఖుర్‌ఆన్ వారి నిందారోపణలన్నింటినీ త్రిప్పి కొట్టడమే కాక ప్రవక్తలందరినీ పరమ పవిత్రులుగా, పరమ ఆదర్శమూర్తులుగా, పాపరహితులుగా పేర్కొనింది. అన్‌అమ్ సూరా 83-88 వరకు ఉన్న వాక్యాలలో అనేక ప్రవక్తల ప్రస్తావనతో పాటు–**"వారందరూ సద్వర్తుల కోవకు చెందినవారే"** (అన్‌ఆమ్: 85) అని కితాబు ఇచ్చింది. అలాగే మత పీష్వాలనుగానీ, దైవంగా భావించే కొలిచే వ్యక్తులనుగాని వారు ఏ మతానికి, వర్గానికి చెందిన వారైనా తూలనాడటం తగదని నొక్కి వక్కాణించింది. **"వారు అల్లాహ్‌ను వదలి వేడు కునేవారిని మీరు దూషించకండి"**(అల్ అన్‌ఆమ్: 108)



2012.indd 2 10/9/12 12:29 PM

ఈ కారణంగానే ఒక ముస్లిం తాను మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారిని ఎంతగా అభిమానించేవాడయినప్పటికీ, ఇస్లాం ధర్మాన్ని ఎంత నిష్టగా పాటిస్తున్నప్పటికీ, ఖుర్‌ఆన్ గ్రంథాన్ని ఎంతగా గౌరవిస్తున్నప్పటికీ, తాను ధర్మ విషయంలో ఎంతో నిజాయితీపరుడయినప్పటికీ, ఒకవేళ తాను గత ప్రవక్తల్లోని ఏ ఒక్క ప్రవక్తను నిరాకరించినా, అగౌరపరచినా, అనుమానించినా, అవమానించినా అతను ముస్లింగా కొనసాగ లేడు.

తర్వాత ఇస్లాం తన్ను అనుసరించే వారినుద్దేశ్యించి చేసిన ముఖ్యోపదేశం ఏమిటంటే, వారు దైవ అంతిమ ప్రవక్త ముహమ్మద్ (స) వారి రాక పూర్వం వచ్చిన ప్రవక్తల పేర్లు తీసుకున్నప్పుడు గౌరవప్రదంగా (అలైహిస్సలామ్) పలకాలని, వారి గురించి మాట్లాడే విషయంలో కడు అప్రమత్తంగా వ్యవహరించాలని, వారి విషయంలో అల్లాహ్‌కు భయపడాలని నొక్కి వక్కాణించింది. ఖుర్‌ఆన్ చేప్పేదేది ఏమిటంటే, **"మేము నీకు (ఓ ప్రవక్తా!) సత్యాన్ని ఇచ్చి శుభవార్తను అందజేసేవానిగా, హెచ్చరించేవానిగా చేసి పంపాము. హెచ్చరించేవాడు రాని సమాజమంటూ ఏది లేదు".** (ఫాతిర్: 24) **"మేము ఏ ప్రవక్తను పంపినా, అతడు విషయాన్ని స్పష్టంగా విడమరచి చెప్పడానికి వీలుగా తన జాతి వారి భాషలో మాట్లాడేవానిగా చేసి పంపాము".** (ఇబ్రాహీమ్: 4)

ఇస్లాం మనిషికి మాట్లాడే స్వేచ్ఛనిస్తుంది. కానీ దానికంటూ కొన్ని మర్యాదలను, హద్దులను కేటాయిస్తుంది, మనిషి తన మత ధర్మాన్ని అనుసరిస్తూ ఇతర సిద్ధాంతాలను, విధానాలను సహేతుకంగా విమర్శించడం, చర్చకు అవకాశమ ఇవ్వడం మంచి విషయమే. కానీ పర దూషణ, పరనింద, పరిహాసాన్ని ఏ మతమూ అంగీకరించదు. ఏ సమాజమూ హర్షించదు.

ఏ మత అవలంబీకులయినా వారి దృష్టిలో పవిత్రమయిన పీఠ్యాలను తూలనాడటం సహించరు. కొన్ని కోట్ల మంది ప్రజల మనోభావాల్ని గాయపర్చే చర్యను ఏ చట్టమూ సహించదు. ఒక దేశానికి సంబంధించిన జెండాను లేదా దేశ చిహ్నాన్ని కించపరిస్తే అట్టివారిని శిక్షించేందుకు మాత్రం కఠిన చర్యలు గైగొనడం జరుగుతుంది. మాదకద్రవ్యాల వ్యాపారం చేసేవారికి మరణ దండన విధించే ప్రభుత్వాలూ ఉన్నాయి. మరలాంటప్పుడు వందల కోట్ల మంది ప్రజలు అభిమానించే, ఆదర్శంగా భావించే వ్యక్తి చెడుగా చిత్రీకరించడం నేరం కాదా? ఈ కారణంగానే ఇస్లాం ప్రవక్తలను కించపరిచే వారికి మరణ దండన శిక్ష అంటుంది. వాస్తవం ఏమిటంటే, మరణ దండనకన్నా ఇంకా కఠిన శిక్ష ఏదయినా ఉంటే అదీ అమలు పర్చాల్సి ఉంటుంది.

**ధనం దొంగలించినవాడు హీనుడట**
**అభిమానధనం కొల్లగొట్టినవాడు ధీరుడట**
**పశువును హింసించినవాడు దండనార్హుడట**
**ప్రవక్తను పరహసించినవాడు హాయిగా ఉండాలట**

ప్రపంచంలో అనేక మతాలు, సిద్ధాంతాలు వచ్చాయి, కనుమరుగై పోయాయి. కానీ పద్నాలుగు శతాబ్దాలు గడుస్తున్నా, మస్జిదుల కూల్చివేత, తలాఖ్, పరదా, బహు భార్యాత్వం వంటి అంశాలను మాటిమాటికీ తిరగదోడుతూ, ముస్లింలను లక్ష్యంగా చేసుకొని మారణహోమాలు సాగిస్తున్నా, ఇస్లాం మాత్రం ప్రభంజనంలా విస్తరిస్తూనే ఉంది. ఇంకా ప్రళయం వరకూ కొనసాగుతూనే ఉంటుంది. కారణం మహా ప్రవక్త (స) వారు తీసుకొచ్చిన విప్లవం ప్రలోభాలది కాదు. ఒకర్ని చంపి ఇంకొర్ని బ్రతికించేది కాదు. ఇది హృదయాంతరాలను ప్రకాశమానం చేసే కాంతి పుంజం.

అది చూపే జీవన విధానంలో పాలకులకు, పౌరులకు, పురుషులకు, స్త్రీలకు, ధనికులకు, బడుగు బలహీన వర్గాలకు కావాల్సిన దిశానిర్దేశం ఉంది. పశుపక్ష్యాదులపై సయితం అది చూపే కారుణ్యం అద్వితీయం.

మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారి వ్యక్తిత్వం పూర్తి ప్రపంచానికి మార్గదర్శకత్వం అని అంటున్నామంటే, ఇది కేవలం మతపరమైన వెర్రో, భ్రమో కాదు. విశ్వాసపరమయిన ఆనంద డోలికల్లో ఓలలాడుతూ చెప్పిన మాట అంతకన్నా కాదు. అదో అక్షర సత్యం. చారిత్రకంగా నిరూపితమయిన వాస్తవం! సమస్త మత మేధావుల నోట వెలువడిన సాక్ష్యం!! కారణం ఆయన (స) తీసుకొచ్చిన బోధనలు ఒక జాతికి, ఒక వర్గానికి, ఒక ప్రాంతానికి, ఒక కాలానికి మాత్రమే పరిమితం కావు. అది జాతి, వంశం, రంగు, భౌగోళిక ఎల్లలు, దేశభాషల పేరుతో మానవులను వర్గాలుగా, కులాలుగా విభజించలేదు. ఒకరితో మంచిగా, ఇంకొరితో చెడుగా ద్వంద్వనీతి అది ఎరుగదు. అలాగే ఆయన ప్రబోధించిన జీవన విధానంలో మానవ జాతికి సంబంధించిన సకల సమస్యలకు పరిష్కారం ఉంది. మనిషికి ఎదురయ్యే పరిస్థితులు – సంతోషం, విచారం, గెలుపు, ఓటమి, సౌభాగ్యం, దౌర్భాగ్యం – అన్నింటిలో అతనికి మార్గదర్శకత్వం వహిస్తుంది. అతను న్యాయవాది అయినా, న్యాయం కోరేవాడయినా, గురువయినా, శిష్యుడయినా, తండ్రయినా, కొడుకయినా, సైనాధికారి అయినా, సైనికుడయినా, సామాజిక జీవితమయినా, ఆర్థిక వ్యవస్థయినా, దేశ అంతరంగిక వ్యవహారమయినా, అంతర్జాతీయ సంబంధాలయినా, శాంతి ఒప్పందాలయినా, రణరంగ నీతి అయినా ప్రతి చోట మహాప్రవక్త ముహమ్మద్ (స) వారి జీవితం కాగడలా మార్గం చూపుతుంది. వీటన్నింటికితోడు ఖుర్‌ఆన్ మరియు ప్రవక్త (స) వారి ప్రవచనాలు మానవాళి వరకు సురక్షితంగా చేరడం మరో విశేషం. ఈ విశిష్ఠతల కారణంగానే ముస్లిం – అతను ఎన్ని ఒడిదుడుకులకు, అగ్ని పరీక్షలకు గురయినా ఎప్పుడు కూడా విశ్వాసపరంగా న్యూనతకు లోనవ్వడు. తను పేదవాడయినా, ధనికుడయినా, పండితుడయినా, పామరుడయినా, ఇతర వర్గాల తరఫు నుంచి దోపిడీ దౌర్జన్యాలకు గురయినా, ఆరు నూరయినా, నూరు ఆరయినా తను మాత్రం సత్య మార్గాన్ని వదలడు. తన – తన, మాన, ధనాలను పణంగా పెట్టడానికి సిద్ధమయిపోతాడేగానీ, ప్రవక్త (స) వారిపై అపవాదును అతను భరించడు. ఒక్క ప్రవక్త ముహమ్మద్ (స) వారిపైనేకాదు దైవప్రవక్తల్లోని ఏ ప్రవక్త పట్ల అమర్యాదగా వ్యవహరించడాన్ని అతను సుతరామూ ఇష్టపడడు.

**తీసుకో మా మేని కండలను; వేసుకో నీ ఇంటి కుక్కలకు.**
**తలపుంటే మా నెత్తురు చేదుకొని; తడుపుకో నీ తోట మొక్కలకు.**
**కసితీరా మా ఆత్మ నొక్కేసి; కాల్చేయి నిప్పుని రాజేసి.**
**ప్రవక్త పట్ల అసలైన మా ప్రేమ ఏనాడు తొణకదు, బెణకదు.**

అతని నోట సదా ఈ మాట ఉంటుంది: "మేము అల్లాహ్‌ను విశ్వసించాము. మాపై అవతరింపజేయబడిన దాని (ఖుర్‌ఆన్)నీ, ఇబ్రాహీమ్, ఇస్మాయీల్, ఇస్హాఖ్, యాఖూబ్ మరియు వారి సంతతిపై అవతరింపజేయబడిన దానినీ, మూసా, ఈసా ప్రవక్తలకు వారి ప్రభువు తరఫున వొసగబడిన దానిని కూడా మేము విశ్వసించాము. మేము వారిలో ఎవరి మధ్య కూడా ఎలాంటి విచక్షణ (వివక్ష)ను పాటించము. మేము ఆయనకే విధేయులము". (అల్ బఖరా: 136)



2012.indd 3 10/9/12 12:29 PM

- శాంతి ప్రియ



# పౌరుషం - 1

పౌరుషం అంటే -, మనిషి, తన వ్యక్తిగత విషయంలో అనవసరంగా ఇతరులు జోక్యం చేసుకోవడం చూసి కోపంతో రగిలిపోవడాన్ని పౌరుషం, రోషం అంటారు. పౌరుషం అనేది ఇటు సమాజ నిర్మాణంలోనూ, అటు కుటుంబ జీవనంలోనూ కీలక పాత్ర పోషిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ కారణంగానే ఇస్లాం ఈ గుణాన్ని ప్రత్యేకించి పేర్కొంటుంది. సయీద్ బిన్ జైద్ (ర) గారి కథనం - దైవ ప్రవక్త ముహమ్మద్ (స) ఇలా సెలవిచ్చారు: "తన ఆస్తిపాస్తుల్ని కాపాడుకుంటూ ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి షహీద్. తన ఆత్మ రక్షణ కోసం మరణించిన వ్యక్తి షహీద్. తన ధర్మాన్ని కాపాడుతూ హత్యకు గురయిన వ్యక్తి షహీద్. తన (మానాన్ని) ఇంటివారిని కాపాడుతూ హతుడయిన వ్యక్తి షహీద్".

ప్రవక్త (స) వారి ప్రవచనంలో పేర్కొనబడిన నాలుగు సందర్భాల్లో నూ పౌరుషమే మనిషి ని ప్రాణాన్ని సయితం పణంగా పెట్టి తన తనాన్ని, మానాన్ని, ధనాన్ని, ధర్మాన్ని కాపా డుకునేలా ప్రేరేపించింది అన్నది నిర్వివా దాంశం. అంటే సహేతుకమయిన పౌరు షం మనిషికి ఇహలోకంలోనే కాదు పర లోకంలో సయితం 'షహీద్' వంటి గొప్ప స్థానాన్ని ప్రసాదిస్తుంది.

**పౌరుషానికి సంబంధించిన ఆదేశం:**

పౌరుషం అనేది తన స్థానంలో సమతౌ ల్యాన్ని పాటించినంత కాలం ఇటు స్త్రీలకు అటు పురుషులకు - ఇరువురికీ ప్రయోజన కరమైన మంచి లక్షణమే. మంచి సహ చర్యం అనేది పౌరుషాన్ని కొరుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ముఖ్యంగా దంపతులిద్దరు ఒండొకరి పౌరు షాన్ని గుర్తించి, గౌరవించి రాజీ పర్చుకునే రీతిన వ్యవహరిస్తే ఆ ఇల్లు ఆనందాల హరి విల్లవుతుంది. ఇదిలా ఉంటే, అర్థం లేని పౌరుషం ఏది అన్న విషయానికొస్తే, దైవ ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు: "నిశ్చయంగా ఒక రకం పౌరుషాన్ని అల్లాహ్ ఇష్టపడతాడు. మరో రకం పౌరుషాన్ని అల్లాహ్ అసహ్యించుకుంటాడు. మరియు బార చాచి నడవటంలోని ఒక రకాన్ని అల్లాహ్ ఇష్ట పడతాడు. మరో రకాన్ని అసహ్యించుకుంటాడు. తగు కారణం ఉండి మనిషి పౌరుషానికి లోను కావడం అల్లాహ్‌కు ఎంతో ఇష్టం.

ఏ కారణం లేకపోయినా కేవలం ఊహాగానాలకు పోయి, లేనిపోని అను మానాలు పెంచుకుని పౌరుషంతో రగిలిపోవడం అల్లాహ్‌కు సుతరామూ ఇష్టం లేదు. ఇక బార చాచి నడవడం అనేది - ధర్మోన్నతి కోసం పోరాడు తూ, దానధర్మాలు చేస్తూ గనక జరిగితే అది అల్లాహ్‌కు ఎంతో ప్రియం. అహంకారానికి, దురభిమానానికి లోనై వ్యతిరేక భావావేశాలతో, నకారాత్మక ధోరణితో బార చాచి నడవటాన్ని అల్లాహ్ ఎంత మాత్రం ఇష్ట పడడు".

(ముస్నద్ అహ్మద్)

**అల్లాహ్ మహా రోషగాడు:**

దైవప్రవక్త (స) వారితో ఇలా ప్రశ్నించడం జరిగింది. "భర్త తన భార్యను మరో పురుషునితో (సంభోగిస్తూ) గనక చూస్తే ఏం చేయాలి?" అందుకు దైవప్రవక్త (స) **"నలుగురు ప్రత్యక్ష సాక్షుల్ని ప్రవేశ పెట్టాల్సి ఉంటుంది"** అన్నారు. ఇదే విషయం తర్వాత కొందరు సహాబాల ముందు ప్రస్తావించిన ప్పుడు సహజంగానే పౌరుషం గలవారైన హజ్రత్ సఅద్ బిన్ ఉబాదా (ర) గారు - ఇది విని **'ఒక వేళ నేనే గనక నా భార్యను పరాయి పురుషునితో చూస్తే అక్కడికక్కడే అతన్ని కరవాలంతో నరికి పోగులెడతాను'** అన్నారు. ఈ వార్త ప్రవక్త (స) వారికి అందినప్పుడు ఆయన ఇలా అన్నారు: **"సఅద్ పౌరుషాన్ని చూసి మీరెందుకు అంతగా ఆశ్చర్యపోతున్నారు? అల్లాహ్ సాక్షి! నేను అతనికన్నా ఎక్కువ పౌరుషం గలవాడను. మరి నాకన్నా మించిన పౌరుషం అల్లాహ్‌ది. ఆయన మహా రోషగాడు. ఈ కారణంగానే అల్లాహ్ బహిరంగమైన, గోప్యమయిన సకల అసభ్య, అశ్లీలతలను నిషేధించాడు"** అని చెప్పారు. (బుఖారీ)

ఖుర్‌ఆన్‌లో ఇలా ఉంది: **"బాహాటంగానూ, గొప్యంగానూ చేసే సిగ్గుమాలిన పనులను, పాపంతో కూడుకున్న ప్రతి విషయాన్నీ, అన్యాయంగా ఒకరి మీద దుర్మార్గానికి ఒడిగట్టడాన్ని - సకల విధమయినటువంటి చెడు కార్యాలను నిశ్చయంగా నా ప్రభువు నిషేధించాడని (ఓ ప్రవక్తా!) ప్రజలకి తెలియ జెయ్యి".** (ఆరాఫ్: 33)

మరో హదీసులో ఇలా ఉంది: **"అల్లాహ్‌కు పౌరుషం వస్తుంది. విశ్వాసికి కూడా పౌరుషం వస్తుంది. అయితే అల్లాహ్ విశ్వాసికన్నా మహా గొప్ప రోష గాడు".** (బుఖారీ, ముస్లిం)



2012.indd 4 10/9/12 12:29 PM

పోతే, అల్లాహ్‌కు కోపాన్ని తెప్పించే చర్యలు, ఏవంటే, **"అల్లాహ్ నిషేధించిన వాటికి దాసుడు పాల్పడటం అనేది ఆయనకు పౌరుషాన్ని తెప్పిస్తుంది".** అని ప్రవక్త (స) వారు సెలవిచ్చారు. (బుఖారీ)

బైబిల్‌లో నిర్గమకాండలో ఇలా ఉంది: **"నీ దేవుడయిన యెహోవాను నేనే....నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండ కూడదు. పైన ఆకాశమందేగాని క్రింద భూమియందేగాని భూమి క్రింద నీళ్ళయందేగాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు. వాటికి సాగిల పడకూడదు. వాటిని పూజించకూడదు. ఏలయనగా నీ దేవుడైన యెహోవానగు నేను రోషము గల దేవుడను".** (నిర్గమకాండ – 20: 3–5)

దాసుడు బాహాటంగానూ, రహస్యంగానూ చేసే దుష్కార్యాల్లో పరమ నీచమయిన కార్యం విగ్రహారాధన, బహుదైవారాధన. అల్లాహ్ దాసుడి వల్ల జరిగే ఏ పాపాన్నయినా క్షమిస్తాడుగానీ, బహుదైవారాధన, షిర్క్‌ను క్షమించడు. దుర్మార్గాల్లోకెల్లా అత్యంత తీవ్రమయిన, ఘోరాతిఘోరమయిన దుర్మార్గం **"నిశ్చయంగా షిర్క్ – బహుదైవారాధనే"** అని ఆయనే స్వయంగా సెలవిచ్చి ఉన్నాడు. దాన్నే మనం దాంపత్య జీవితంలో స్వామి ద్రోహం అనంటాము.

షిర్క్ తర్వాత అల్లాహ్‌కు పౌరుషాన్ని తెప్పించే విషయం వ్యభిచారం. ప్రతి శుక్రవారం మనం ప్రసంగ వేదికల నుండి వింటూ వస్తున్న ఆదేశం ఎంత మహోత్కృష్టమైనదో చూడండి: **"ఇన్నల్లాహ యామురు బిల్ అద్లి వల్ ఇహ్సాన్...."** దీనర్థం ఏమిటో తెలుసా? "నిశ్చయంగా అల్లాహ్ న్యాయం చేయమని, ఉపకారం చేయమనీ, ఉదారంగా వ్యవహరించమనీ, బంధువుల హక్కులను నెరవేర్చమనీ ఆజ్ఞాపిస్తున్నాడు. ఇంకా – నీతి బాహ్యమయిన పనుల నుండీ, సకల విధమయినటువంటి చెడుల నుండీ, అన్ని విధాల దౌర్జన్యం నుండీ ఆయన ఆపుతున్నాడు. మీరు గుణపాఠం గ్రహించడానికి ఆయన స్వయంగా మీకు హితోపదేశం చేస్తున్నాడు". (నహల్: 90)

ఓ సారి సూర్యగ్రహణం అయింది. అప్పుడు దైవ అంతిమ ప్రవక్త ముహమ్మద్ (స) ఒక సుదీర్ఘమయిన ఉపన్యాసం ఇచ్చారు. అందులో ఆయన (స) ఇలా అన్నారు: **"ఓ ముహమ్మద్ (స) సముదాయమా! అల్లాహ్ సాక్షి! అల్లాహ్‌కు మించిన రోషగాడు ఎవడూ లేడు. తన దాసుడు తన దాసితో వ్యభిచరించడం, అక్రమ సంబంధం పెట్టుకోవడం ఆయనకు మహా పౌరుషాన్ని తెప్పిస్తుంది. ఓ ముహమ్మద్ (స) సముదాయామా! నాకు తెలిసిన విషయాలు మీకు తెలిసి ఉంటే మీరు చాలా తక్కువగా నవ్వేవారు. చాలా ఎక్కువగా ఏడ్చేవారు".** (బుఖారీ)

మరో సందర్భంలో ఆయన ఇలా హెచ్చరించారు: **"(విశ్వాసి) దాసుడు వ్యభిచరించేటప్పుడు విశ్వాసం (ఈమాన్) అతన్నుంచి వేరయి పోతుంది. ఆ చెడు కార్యం నుండి బైట పడేంత వరకు విశ్వాసం అతని వద్దకు తిరిగి రాదు. ఆ అశ్లీల చేష్ట నుండి బైట పడిన మీదటే అది అతన్ని సమీపిస్తుంది".** (మిష్కాత్)

అంటే, పౌరుషం విశ్వాసాని (ఈమాన్)కి సయితం వస్తుంది. ఈ కారణం వల్లనే ఆ నీతిమాలిన చర్యకు దాసుడు పాల్పడుతున్నంత కాలం అది అతన్నుండి దూరంగా ఉంటుంది. ఇది ఎంత దౌర్భాగ్య స్థితియో ఒక్కసారి ఆలోచించండి!

ఓ సారి యూదుల రాయమారి ఒకడు దైవప్రవక్త (స) వారి సన్నిధికి వచ్చి – 'మీరు తీసుకొచ్చిన స్పష్టమయిన సూచనలు, ఆదేశాలు ఏమిటి?' అని ప్రశ్నించాడు. అందుకు సమాధానం ఇస్తూ **"మీరు అల్లాహ్‌తో పాటు ఇతరుల్ని భాగస్వాములుగా చేసి పూజించకండి. దోపిడి, దొంగతనాలకు పాల్పడకండి. వ్యభిచారానికి, అక్రమ సంబంధానికి ఒడిగట్టకండి. సుశీలవతి అయిన స్త్రీ మీద లేనిపోని నిందలు మోపకండి"** అని బదులిచ్చారు. (మిష్కాత్)

మరో సందర్భంలో ఒక వ్యక్తి దైవప్రవక్త (స) వారి సన్నిధికి వచ్చి – **"అత్యంత ఘోరమయిన పాపం ఏది?' అని ప్రశ్నించాడు. "అల్లాహ్ మనిషిని నఖశిఖ పర్యంతం తీర్చిదిద్ది అందంగా పుట్టించాడు. అయినా మనిషి అల్లాహ్‌ను వదలి ఇతరులను ఆరాధించడం"** అన్నారు. 'తర్వాత ఏది?' అని అడగ్గా – **"తనతోపాటు తింటాడన్న (తిండి పెట్టలేమనే) భయంతో తన సంతానాన్ని హతమార్చడం"** అని బదులిచ్చారు. 'ఆ తర్వాత ఏది?' అని ప్రశ్నించగా – **"పొరుగువాని భార్యతో వ్యభిచరించడం"** అని జవాబిచ్చారు. (బుఖారీ)

అలాగే ప్రళయ సూచనల్ని తెలియజేస్తూ ఆయన ఇలా అభిప్రాయ పడ్డారు: **"జ్ఞానం నశించి, అజ్ఞానం సర్వత్రా వ్యాపించడం. మద్య సేవనం సర్వ సాధారణమైపోవడం. వ్యభిచారం పెచ్చరిల్లడం. (ప్రమాదకరమయిన వైరస్‌లా మానవ జీవితాల్ని అస్తవ్యస్తం చేయడం). పురుషుల సంఖ్య తగ్గి స్త్రీల సంఖ్య పెరగటం. ఎంత వరకంటే 50 మంది స్త్రీలకు పోషకునిగా ఒకే పురుషుడు మిగిలి ఉండటం"** అని. (బుఖారీ)



అదే విధంగా – **"ఏ జాతిలో వ్యభిచారం విచ్చలవిడిగా కొనసాగుతుందో ఆ జాతిలో మృత్యువు విలయతాండవం చేస్తుంది".** (మిష్కాత్)

**"ఏ జాతిలోనయితే వ్యభిచారం (జారస్త్రీ) శిరసెత్తి నడుస్తుందో (నేటి సినీ తారలు, ఫ్యాషన్ భామలు) ఆ జాతిలో కరువు రక్కసి తాండవిస్తుంది. మరే జాతిలోనైతే లంచం ఒక సాధారణ విషయమైపోతుందో ఆ జాతి భయానికి, అభద్రతాభావానికి, అశాంతికి, అలజడికి గురిచేయబడుతుంది".** (మిష్కాత్)

దైవప్రవక్త (స) వారు తన విషయంలో ఎప్పుడూ కోపానికి, ఆవేశానికి లోను కాలేదు. అయితే ప్రజలు ధర్మం నిర్దేశించిన హద్దులను నిర్దాక్షిణ్యంగా చెరిపివేయడం చూసి అగ్రహోదగ్రులయ్యేవారు. ఓ గొప్ప వంశానికి చెందిన స్త్రీ విషయంలో ఒక సహాబీ సిఫారసు చేసినప్పుడు ఆయన కోపగించుకున్నారు. ధనిక, నిరుపేదల విషయంలో సమానంగా వ్యవహరించాల్సిందిగా ఉపదేశించారు.



2012.indd 5 10/9/12 12:29 PM

# అబ్రహా (ఏనుగు వాళ్ళ గాథ) -1

- ఖుర్‌ఆన్ కథామాలిక

అబీసీనియా పరిపాలనలో ఉన్న యమన్ వలస రాజ్యానికి సైన్యాధిపతి అబ్రహా. తన సైన్యంతో యమన్‌పై అధికారాన్ని కైవసం చేసుకున్నాడు. అబ్రహాతో యుద్ధం చేసే బదులు అతడినే యమన్‌కు గవర్నరుగా నియమించడం మంచిదని అబీసీనియా రాజు భావించాడు.

యమన్‌కు పోరుగున ఉంది మక్కా. యమన్ ప్రజలే కాదు, ఆ చుట్టు ప్రక్కల ప్రజలందరూ మక్కా పట్ల గౌరవాదరాలు, భక్తిప్రపత్తులు ప్రదర్శించడాన్ని అబ్రహా చూశాడు. మక్కా యాత్ర కోసం ప్రజలు దూరదూర ప్రాంతాల నుంచి రావడాన్ని చూశాడు. ప్రజలను క్రైయిస్తవం పట్ల ఆకర్షితులయ్యేలా చేయడానికి, వారిని మక్కాకు దూరం అయ్యేలా చేయడానికి నిర్ణయించుకుని సన్‌ఆ నగరంలో ఒక అందమైన ఆరాధనాలయం నిర్మించాడు. సన్‌ఆ పట్టణం యమన్‌కు రాజధాని నగరం. మక్కాలోని కాబా గృహం చాలా సాధారణంగా ఉంటుంది. అబ్రహా రాజు సన్‌ఆలో నిర్మించిన ఆరాధనాలయం అట్టహాసంగా, అనేక అలంకరణలతో చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. కాని అంత గొప్ప కట్టడాన్ని నిర్మించినప్పటికీ అతను ఊహించినట్లు జరగలేదు. వివిధ ప్రదేశాల ప్రజలే కాదు, స్వయంగా తన ప్రజలు కూడా మక్కా యాత్రకు వెళ్ళడం మానుకోలేదు. ప్రాచీన కాబాకు పోటీగా అబ్రహా కొత్త దైవగృహాన్ని నిర్మించాడని చెప్పుకుంటూ ప్రజలు అతడి ప్రయత్నాల పట్ల నవ్వుకునేవారు.

అబ్రహా నిర్మించిన ఆరాధనాలయాన్ని కనాన్‌కు చెందిన ఒక వ్యక్తి దూషించడమే కాదు, ఆరాధనాలయానికి నష్టం కలిగించాడు. దీంతో అబ్రహాకు తీవ్రమైన కోపం వచ్చింది. కాబా గృహం పట్ల ప్రజలకున్న అభిమానం వల్లనే, కాబా గృహం పట్ల ప్రజలకున్న గౌరవప్రపత్తుల కారణంగానే తాను నిర్మించిన ఆరాధనాలయం పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారని భావించాడు. కాబా పట్ల అతని కోపం, ద్వేషం ఎక్కువయ్యాయి. ఎలాగైనా కాబా గృహాన్ని నాశనం చేయాలని భావించాడు. కాబా గృహంపై దాడికి ఒక పెద్ద సైన్యాన్ని సమకూర్చుకున్నాడు.

### వ్యతిరేకత

అబ్రహా రాజు కాబా పట్ల విద్వేషం పెంచుకున్నప్పటికీ యమన్ ప్రజలు మాత్రం కాబా పట్ల గౌరవాదరాలు ప్రదర్శించారు. కాబాను కూలదోయాలన్న అబ్రహా ఆలోచనను తీవ్రంగా వ్యతిరేకించారు. తునాఫర్ అనే ఒక ధర్మపరాయణుడు ప్రజలను సమీకరించి అబ్రహా సైన్యంతో పోరాడాడు. కానీ బలమైన అబ్రహా సైన్యం ముందు వారు నిలువలేకపోయారు. ఇంకా కొన్ని తెగలు కూడా అబ్రహాను వ్యతిరేకించాయి. కాని వారెవ్వరూ అబ్రహాను నిలువరించలేకపోయారు. అందరినీ అబ్రహా ఓడించాడు. ఓడిపోయిన తెగలు భారీ కప్పాలు చెల్లించి అబ్రహాకు లొంగిపోవలసి వచ్చింది. ఇలా ఓడిపోయిన తెగలకు చెందిన వారిలో కొందరిని అబ్రహా తన వెంట మక్కాకు రమ్మన్నాడు.

మక్కాకు వెళ్ళే సురక్షిత మార్గం చూపాలని ఆదేశించాడు. అబూరిగాల్ అనే వ్యక్తి అబ్రహాకు ముగమ్మస్ ప్రాంతానికి దారి చూపాడు. ముగమ్మస్ ప్రదేశం తాయిఫ్, మక్కాలకు మధ్యన ఉంది. అబ్రహా సైన్యం అక్కడ బిడారు వేసింది (అబూ రిగాల్ సమాధి ముగమ్మస్ వద్ద ఇప్పటికీ భద్రంగా ఉందంటారు).

అక్కడి నుంచి అబ్రహా బలమైన దళాన్ని పంపి తిహామా, ఖురైష్ తెగల పశువులను స్వాధీనపరచుకుని తీసుకురమ్మన్నాడు. అబ్రహా సైన్యం ఆహార అవసరాలకు ఆ పశువులు కావాలి, అలా దోచుకువచ్చిన పశువుల్లో మక్కాలోని ఖురైష్ నాయకుడు, హాషిమ్ కుమారుడు అబ్దుల్‌ముత్తలిబ్ కు చెందిన రెండు వందల ఒంటెలు కూడా ఉన్నాయి. హజ్ యాత్రికులకు నీటి సరఫరా చేసే బాధ్యత కూడా ఆయన నిర్వహిస్తుంటారు. (అబ్దుల్ ముత్తలిబ్ ప్రవక్త ముహమ్మద్ (స)కు తాతగారు).

మక్కా ప్రజలు అబ్రహాను పట్టణంలోకి రాకుండా అడ్డుకోవాలని సన్నాహాలు ప్రారంభించారు. ఒక సైన్యాన్ని సమకూర్చడం మొదలుపెట్టారు. కాని అబ్రహా సైన్యాన్ని చూసిన తర్వాత, అంత భారీ సైన్యాన్ని నిలువరించడం తమ వల్ల కాదని గ్రహించారు.

అబ్రహా వద్ద నుంచి ఒక సందేశహరుడు మక్కా నగరానికి వచ్చాడు, ఖురైష్ నాయకులతో కలసి మాట్లాడాలన్నాడు. అతడిని అబ్దుల్ ముత్తలిబ్ వద్దకు తీసుకు వెళ్ళారు. ఆ సందేశహరుడు అబ్రహా సందేశాన్ని వినిపించాడు.



2012.indd 6 10/9/12 12:29 PM

అబ్రహా మక్కా నగర ప్రజలతో పోరాడాల ని రాలేదు. వారికి ఎలాంటి హాని తల పెట్టడం అతడి ఉద్దేశ్యం కాదు. అబ్రహా కేవలం కాబా గృహాన్ని పడగొట్టడానికి మాత్రమే వచ్చాడు. కాబట్టి ఈ విషయం చర్చించడా నికి అబ్దుల్ ముత్తలిబ్‌ను అబ్రహా ఆహ్వానించాడు.

### ఒంటెల సమస్య

అబ్దుల్ ముత్తలిబ్ తన కుటుంబ సభ్యుల తో, తన సలహాదారులతో కలసి అబ్రహా వద్దకు వెళ్ళారు. అబ్దుల్ ముత్తలిబ్ గాంభీ ర్యం చూసి అబ్రహా అవాక్కయ్యాడు. ఆయన్ను చాలా మర్యాదగా ఆహ్వానిం చాడు. తన ప్రక్కన ఆయన్ను కూర్చుండ బెట్టుకున్నాడు. ఆ విధంగా రాజు తన ప్రక్కన కూర్చుండబెట్టడం అత్యున్నత స్థాయి మర్యాదకు చిహ్నం. అబ్రహా ఆయనతో మీరేమన్నా విజ్ఞప్తి చేయాలను కుంటున్నారా అని ప్రశ్నించాడు. అబ్దుల్ ముత్తలిబ్ జవాబిస్తూ, సైన్యం పట్టుకెళ్ళిన తన రెండు వందల ఒంటెలను తిరిగి ఇప్పించాలని అన్నాడు. ఈ విజ్ఞప్తి విని అబ్రహా కాస్త నిరాశ చెందాడు. అబ్దుల్ ముత్తలిబ్‌తో, **"నేను మిమ్మల్ని మొదట చూసినపుడు మీ గాంభీర్యం చూసి అచ్చెరు వొందాను. అందువల్లనే మీకు అత్యున్నత మర్యాద ఇచ్చాను. కాని ఇప్పుడు మీరు ఒక సాధారణ మనిషి మాదిరి చాలా చిల్లర స్థాయి విజ్ఞప్తి చేశారు. ఇక మీ మీద నాకు ఎలాంటి గౌరవం మిగల్లేదు. మీరు కాబా గృహాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తారని నేను భావించాను"** అన్నాడు. అబ్దుల్ ముత్తలిబ్ వెంటనే జవాబిస్తూ, "నేను ఆ ఒంటెలకు యజమానిని, వాటిని మీసైన్యం ఎత్తుకు వచ్చింది. ఇక కాబా విషయమం టారా, కాబా గృహం యజమాని ఉన్నాడు. దాని రక్షణ ఆయనే చూసుకుంటాడు" అన్నారు. అబ్రహా ఈ మాటలు విని కోపం గా, "మా నుంచి మిమ్మల్ని ఎవరు కాపాడ గలరు?" అన్నాడు. "అయితే, మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి" అన్నారు అబ్దుల్ ముత్తలిబ్. మహాగంభీరంగా కనబడే ఆ వృద్ధుని నిర్లక్ష్యధోరణి చూసి అబ్రహా మరేమీ మాట్లాడ లేకపోయాడు. తన సైన్యం పట్టుకువచ్చిన ఒంటెలను అప్పగించాడు. అబ్దుల్ ముత్తలిబ్‌తో వచ్చిన ఇతర సభ్యులు అబ్రహాకు నచ్చజెప్పడానికి, కాబా గృహానికి నష్టం కలిగించకుండా చూడడానికి ప్రయ త్నించారు. అందుకు బదులుగా తిహామా, ఖురైష్ తెగలు పండించే పంటలో మూడవ వంతు అబ్రహాకు చెల్లించడానికి కూడా సిద్ధ పడ్డారు. కాని అబ్రహా ఒప్పుకోలేదు. అతడు సంపద కోసం రాలేదు. కాబాను ధ్వంసం చేయాలన్న ఉద్దేశ్యంతోనే వచ్చాడు. మక్కా ప్రతినిధులు బరువెక్కిన హృదయాలతో వెను దిరిగారు. ఇప్పుడేం జరుగనుందో వారికి అర్థం కాలేదు.





### ఖాళీ అయిన మక్కా


అబ్దుల్ ముత్తలిబ్ మక్కా ప్రజలను నగరం వదలి కొండల్లో తలదాచుకోవలసిందిగా సలహా ఇచ్చారు. అబ్రహా సైన్యం వెళ్ళే వరకు తిరిగి నగరానికి రావద్దని అన్నారు. ఆ రాత్రి మక్కా ప్రజలు కాబా గృహానికి వీడ్కోలు ప్రదక్షిణ చేశారు. అబ్దుల్ ముత్త లిబ్, ఆయన సలహాదారులు కాబా గృహం ద్వారాన్ని ఆలింగనం చేసుకుని సుదీర్ఘకాలం దేవుణ్ణి ప్రార్థించారు. ఎలాగైనా కాబా గృహా న్ని కాపాడాలని మొరపెట్టుకున్నారు.

మరుసటి రోజు అబ్రహా తన ఏనుగునెక్కి కాబా గృహాన్ని ధ్వంసం చేయడానికి బయలుదేరాడు. ఆ సైన్యం కాబా సమీపిస్తున్నప్పుడు హఠాత్తుగా అబాబీల్ అని పిలువబడే పక్షులు గుంపులు గుంపు లుగా వచ్చాయి. ఆ పక్షులు గులక రాళ్ళ ను కరచుకు వచ్చాయి. ఆ మహాసైన్యంపై ఆ పక్షులు రాళ్ళను వేయడం ప్రారంభిం చాయి. పక్షులు జారవిడిచిన ఆ రాళ్ళు శరవేగంగా సైనికు ల శరీరాలను చీల్చు తూ నేలపై పడసాగాయి. చాలా మంది అప్పటికప్పుడే మరణించారు. అబ్రహా తీవ్రంగా గాయపడ్డాడు. తన సైన్యాన్ని తక్షణం ఉపసంహరించుకుని యమన్‌కు తిరుగు ప్రయాణమయ్యాడు. యమన్ రాజధాని నరగం సన్‌ఆ చేరుకున్న తర్వాత కొన్ని రోజులకే అబ్రహా తీవ్రమైన బాధతో మరణించాడు. అప్పటి నుంచి అరబ్బులు తమ కేలండరును మార్చుకుని ఈ సంవత్సరం నుంచి కొత్త కేలండరు ను, "ఏనుగుల సంవత్సరం" నుంచి లెక్క మొదలయ్యే కేలండరును తయారు చేసుకున్నారు.



ఈ అద్భుతమైన సంఘటన నిజానికి ప్రవక్త ముహమ్మద్ (స) రాకకు ముందు, ఆయన రాకను సూచిస్తూ జరిగింది. ప్రవక్త ముహమ్మద్ (స) కూడా ఆ సంవ త్సరమే జన్మించారు. ఆయన పెరిగి పెద్దయి కాబా గృహాన్ని విగ్రహారాధన నుంచి కాపాడారు.

(దివ్యఖుర్‌ఆన్: 105:1-5)






2012.indd 7 10/9/12 12:29 PM

**ఏరు; దాని రూటే వేరు:** **"వారికక్కడ సొంటి కలిపిన మదు పాత్రలు త్రాగటానికి ఇవ్వబడతాయి".** (అద్దక్రూ: 17)
అరబీలో జన్‌జబీల్ అంటే సొంటి లేక ఎండు అల్లం.ఇది వేడి వస్తువు. దీన్ని కలుపడం వల్ల మనసుకు, మస్తిష్కానికి ఒకలాంటి వెచ్చదనమ్మ, హాయి లభిస్తుంది. సొంటి అరబ్బులకు ఎంతో ప్రియమైనది. వారు కాఫీ మాదిరిగా త్రాగే **'ఖహ్వా'**లో కూడా సొంటి కలుపబడుతుంది. మొత్తానికి స్వర్గంలో రెండు రకాల మద్యం ఉంటుంది. ఒకటి: చల్లని మద్యం – అందులో కర్పూర జలం కలుపబడుతుంది. రెండవది: వేడినచ్చే మద్యం. అందులో సొంటి కలుపబడుతుంది. అల్లంగానీ, ఎండు అల్లం – సొంటిగానీ మొక్కకాదు. వేరు. దీని రూటే వేరు. ఎదైనా పని చేయడం వల్ల కలిగే అలసట అల్లం వాసనతో తగ్గిపోతుంది. వాంతులయ్యే ఫీలింగ్ ఉన్నట్లుగా అనిపించే వికారం అల్లం రసంతో మటుమాయమవుతుంది.

**జీలకర్ర:** దీన్ని పూర్వం నుండి మన పూర్వీకులు వాడుతున్నారు. రోమన్లు మిరియాలకు బదులుగా జీలకర్రను వాడేవారు, దీనిలో ఎన్నో ఔష దాలున్నాయి. అన్నింటికంటే ప్రధానమయినది ఏమిటంటే, దీన్ని ఒకింత ఎక్కువగా వాడేవారిలో ఒత్తిడిని ఎదుర్కునే శక్తి కూడా ఎక్కువగానే ఉంటుంది.

**పసుపు:** వంటకాల్లో దినుసుగా మాత్రమే కాకుండా...క్రిమి సంహారిణిగా పసుపుతో ఒనగూడే ఆరోగ్య ప్రయోజనాలు మనకు చాలా ఎక్కువే తెలుసు. దీనికి తోడుగా మరో ప్రయోజనం ఏమిటంటే... అజీర్ణాన్నినయం చేయగల సామ ర్థంతోపాటు క్యాన్సర్‌ను నిరోధించే శక్తి పసుపు లో ఉంది.

**ఏలకులు:** ఏలకుల్లో తెలుపు, నలుపు, ఆకుపచ్చ మూడు రకాలు ఉంటాయి. అందులో ఆకుపచ్చవి అన్నింటికంటే శ్రేష్ఠం. నోటి దుర్గంధాన్ని పోగొట్టడానికి మాత్రమే ఏలకులు పనికి వస్తాయి అన్నది పరిమిత మాట. అవి స్థూలకాయాన్ని కూడా నివారిస్తాయి. పంటి సమస్యలు, చిగుళ్ల ఇన్ఫెక్షన్‌ను నిరోధిస్తాయి.




**దాల్చీనీచెక్క:** దీని నుండి సేకరించిన నూనేలో యాంటీ బ్యాక్టరియల్ గుణాలుం టాయి. అందుకే వాటి నుంచి సోకే ఇన్ఫెక్షన్ కు దాల్చీని మంచి ఔషదం. అంతేకాదు,కొంత మేరకు రక్తంలోని చక్కెర పాళ్లను నియం త్రించడానికిదోహదపడుతుంది. దాల్చీని చెక్క నమలడంగానీ, దాని నుంచి వచ్చే వాసన పీల్చడంగానీ వేడిని పెంచుతుంది.

దీని నుండి సేకరించిన నూనేలో యాంటీ బ్యాక్టరియల్ గుణాలున్నాయి. అందుకే వాటి నుంచి సోకే ఇన్ఫెక్షన్‌కు దాల్చీని మంచి ఔషదం.

**లవంగం:** పంటి నొప్పికి లవంగం నూనె రాయడం, దగ్గు వచ్చినప్పుడు లవంగ మొగ్గను బుగ్గన పెట్టుకోవడం తరతరా లుగా మన ఇళ్లల్లో పాటిస్తున్న వైద్య సూత్రమే. లవంగం లోని 'యూజనాల్' అనే లోకల్ అనస్టీషియా కలి గించే గుణం వల్ల ఈ నొప్పి నివారణ కలుగుతోందని పరిశోధన ఫలితాల వల్ల తెలుస్తోంది. పంటి నొప్పినే కాదు లవంగం నోట్లోని పుండ్లను సయితం సమర్థంగా తగ్గిస్తుంది.

**కరివేపాకు:** తాలింపుల్లో వాడే కరివేపాకు వల్లనే దక్షిణ భారత దేశంలో క్యాన్సర్ల తాకిడి తక్కువట. దీంతో మరో ప్రయోజనం కూడా ఉంది. కరివేప ఆకులను పాలతో కలిపి వేడి చేసి ఒంటిపై ర్యాష్ ఉన్న చోట పూస్తే వెంటనే తగ్గుతుంది. దురద, మంట తగ్గి వెంటనే ఉపశమనం కలుగుతుంది.



2012.indd 8 10/9/12 12:29 PM



# ఇల్లు ఆనందాల కారివిల్వాలంటే....

- బుష్రా ఫాతిమా

బాబుల్‌కి దుఆఁయేఁ లేతీ జా
తుఝ్‌కో సుఖీ సంసార్ మిలే
మైకేకి కభీ నా యాద్ ఆయే
ససురాల్‌మే ఇత్నా ప్యార్ మిలే
.....
హోఁటోఁపె హన్సీకి ధూప్ ఖిలే
మాథేపె ఖుషీగా తాజ్ రహే

కూతురి ఇల్లు ఆనందాల హరివిల్వాలని కోరుకోని తల్లిదండ్రులుండరు. ఇది ప్రతి తల్లి దండ్రుల కల, ఆశ, ఆశయం కూడా. వారి ఈ కల ఫలించాలంటే వారి దీవెనలతోపాటు వధువుగా వెళుతున్న కూతురిలో సయితం కొన్ని ఉత్తమ లక్షణాలు ఉంటేనే అది సాధ్యమవుతుంది. ఆ మేరకు దోహదపడే కొన్ని విషయాలను తెలుసకుందాం!

భార్యాభర్తలు ఒండొకరి పట్ల గౌరవమర్యాదలు కలిగి ఉండాలని, ఒండొకరి బావోద్వేగాలను అర్థం చేసుకుని మసలుకోవాలని. మన్నింపుల వైఖరి అవలంబించాలని ఇస్లాం హితవు చేస్తోంది. పూర్వ కాలం నుండి అన్ని సమాజాల్లోనూ ఉన్న సంప్రదాయం ఏమిటంటే, కూతురిని పెళ్ళి చేసి భర్త ఇంటికి సాగనంపేటప్పుడు తల్లులు తమ కుమార్తెలకు భర్త పట్ల కలిగి ఉండవలసిన గౌరవమర్యాదల గురించి మరియు అతని పట్ల చూపించవలసిన శ్రద్ధ గురించి నొక్కి వక్కాణించేవారు. ప్రాంతం, సంప్రదాయాన్ని బట్టి ఆ హితవు ఉత్తమంగానూ, అత్యుత్తమంగాను ఉండేది. అటువంటి ఓ తల్లి హితోపదేశాన్ని ఇక్కడ పొందు పరుస్తున్నాము. నిజంగా ఆ మాతృమూర్తి మాటలు ముత్యాలే!

ఆమె భర్త పేరు ఔఫ్ బిన్ ముహల్లమ్ ఆష్ షైబానీ. ఈయన ఆరబ్బుల్లో గొప్ప వంశానికి చెందిన కీర్తిప్రతిష్టలు గల నాయకుల్లో ఒకరు. ఆయన సతీమణి మహా గొప్ప వివేకం గల మహిళ. ఆమె తన కూతురిని సాగనంపుతూ ఇలా హితవు పలికింది:

**ఓ నా గారాలపట్టీ!** నీవు గొప్ప వంశానికి వారసురాలివి మరియు మంచి నడవడిక కలదానివి కాబట్టి ఈ సలహా నీకు అవసరమా?అంటే, అవసరమే అంటాను. ఎందుకంటే ఈ సుగుణాలు నీలో పుష్కలంగా ఉన్నాయని నాకు తెలుసు. కాని మరచిపోయిన పాఠాన్ని జ్ఞాపకం చేసినట్లుగాను, గుర్తుంటే, సలహాగాను ఉంటుందుందని నేనీ మాటలు చెబుతున్నాను. నా ఈ మాటలను మూట కట్టుకో.

**ఓ నా చిట్టి తల్లీ!** తన తండ్రి ఐశ్వర్యవంతుడు అన్న ధీమాతో భర్త లేకుండా ఓ స్త్రీ అన్నీ చేసుకోగలిగితే మేమంతా భర్త లేకుండానే అన్ని చేసుకోగలిగేవాళ్లము.

వాస్తవంగా స్త్రీలు, పురుల కోసం, పురుషులు స్త్రీల కోసం సృష్టించబడ్డారు. కనుక వివాహం అనేది ఓ అనివార్య అంశం.

**ఓ నా చిట్టి తల్లీ!** నీవు ఏ ఇంటిలో పెరిగావో, ఎక్కడ నడక, నడవడిక నేర్చుకున్నావో ఆ పరిచయ ప్రాంతాన్ని వదిలి తెలియని చోటుకి వెళుతున్నావు. నీకు అంతకు ముందు పరిచయం లేని ఓ సహచరునితో నీ జీవితాన్ని పంచుకోబోతున్నావు. అతనితో కలిసి బ్రతికేందుకు బయలుదేరుతున్నావు.

నిన్ను మనువాడటం ద్వారా, అతడు నీకు యజమాని అయ్యాడు కాబట్టి అతని వద్ద నీవు సేవకురాలి వలే ఉంటే, అతను నీకు సేవకుడిగా మారతాడు.

నేను నా స్వహస్తాలతో పొదిగిన ముత్యాల హారాన్ని నీకు బహుమానంగా ఇస్తున్నాను. అది నీకో జ్ఞాపిక మరియు మార్గదర్శి కూడా.

**మొదటి ముక్కం:** నీవు నీ భర్త సహచర్యంలో తృప్తి చెందు. సర్దుకుపోయే గుణం నీలో ఉండాలి. నీ భర్త మాట, ఆదేశం పట్ల విధేయత కలిగి ఉండు.

**రెండు ముక్కం:** సంతృప్తి మనశ్శాంతిని స్తుంది. అసంతృప్తి అనర్థాలను సృష్టిస్తుంది. అలాగే భార్య భర్త పట్ల విధేయత కలిగి ఉండటం అల్లాహ్‌ను రాజీ పరుస్తుంది.

**మూడు ముక్కం:** నీ భర్త నీ నుండి సువాసన పరిమళాన్ని ఆఘ్రాణించాలేగానీ, దుర్వాసన ఆనవాళ్ళు నీలో కనబడకూడదు.

**నాలు ముక్కం:** నీవు సదా అతని ముందర అందంగా, సుకుమారంగా ఉండేందుకు ప్రయత్నించు. నీ దుస్తుల్లోగానీ, మాట, నడవడికలోగానీ అతను ఎలాంటి వికారాన్ని చూడకూడదు. కాటుక అలంకరణని పెంచుతుందని గుర్తుంచుకో.

**అయిదు ముక్కం:** భోజన సమయానికి రుచికరమయిన వంటకాలను అతని కోసం సిద్ధ పరచి ఉంచు. (అతను భోంచేసేంత వరకు ఇంటి విషయాలు, బైటి వ్యవహారాల గురించి చర్చించకు.)

**ఆరు ముక్కం:** అతను విశ్రాంతి తీసుకునే సమయంలో ఎలాంటి అలికిడి కాకూండా చూసుకో. ఆకలి తీవ్రత మండుతున్న జ్వాల వంటదయితే, నిద్రాభంగం కోపాన్ని తెప్పించే విషయం అని మరువకు.

**ఏడు ముక్కం:** అతని నౌకర్లు మరియు సంతానం పట్ల శ్రద్ధ వహించు. అతని సంపదను, సంసారాన్ని చక్కబెట్టు.

**ఎనిమిదు ముక్కం:** నీవు అతని సంపద విషయంలో తీసుకునే జాగ్రత్త నిన్ను అతను మెచ్చుకునేలా చేస్తుంది. నీవు అతని సంతానం నౌకర్ల విషయంలో చూపే శ్రద్ధ నీలోని ప్రతిభను అతను గుర్తించేలా చేస్తుంది.

**తొమ్మిదు ముక్కం:** నీవు నీ భర్త రహస్యాలను ఎన్నటికీ బయట పెట్టకు. అతని ఆజ్ఞ ఉల్లంఘనకు పాల్పడకు.

**పదు ముక్కం:** నీవు అతని రహస్యాలను బహిర్గతం చేస్తే అతనికి చేసిన ద్రోహ భావం నిన్ను వెంటాడుతూనే ఉంటుంది. నీవు అతని ఆజ్ఞ ఉల్లంఘనకి పాల్పడితే అతని హృదయంలో నీ పట్ల ద్వేషభావం చోటుచేసుకుంటుంది.

**ఓ నా చిట్టి తల్లీ జాగ్రత్త!** అతడు విచారంగా ఉన్నప్పుడు అతని ముందు సంతోషాన్ని ప్రదర్శించకు. అతను సంతోషంగా ఉన్నప్పుడు అతని ముందు విచారాన్ని కనబర్చకు. ఎందుకంటే మొదటిది యుక్తాయుక్తాల జ్ఞానలేమిని సూచిస్తే, రెండవది – బాధ కలిగిస్తుంది. నీకు సాధ్యమయిన స్థాయిలో, రీతిలో అతని పట్ల గౌరవభావం కలిగి ఉండు. నీకు వీలయినంతగా అతనికి అనుకూలంగా మసలుకో. అప్పుడు నీ సహచర్యం, నీతో సంభాషణ అతనికి ఆనందాన్నిస్తుంది. తద్వార మీరిరువురు జీవిత మకరందాన్ని తనివితీరా ఆస్వాదించవచ్చు.

**తెలుసుకో ఓ నా చిట్టి తల్లీ!** నీ సంతోషంకన్నా ముందు అతని సంతోషానికి ప్రాధాన్యతనివ్వు. నీ కోరికలకు ముందు అతని కోర్కెలకు ప్రాముఖ్యతనివ్వు.

ఈ తల్లి చేసిన ఈ మహోపదేశాల్ని తూచా తప్పకుండా పాటించిన ఆ కూతురి కడుపున జన్మించినవారు తర్వాత రాజులై పరిపానా పగ్గాలు చేపట్టారు. అందుకే పెద్దలన్నారు:**'ప్రతి విజయం వెనక ఓ స్త్రీ ఉంటుంది"** అని.



2012.indd 9 10/9/12 12:29 PM

- విశ్వ శాంతి అన్వేషణా కేంద్రం




మర్యమ్ కుమారుడైన మసీహ్ (మెస్సయ్య)యే అల్లాహ్ అని అన్నవారు నిశ్చయంగా అవిశ్వాసానికి పాల్పడినట్లే. వాస్తవానికి మసీహ్ (యేసు) ఇలా అన్నారు: **"ఇస్రాయేలు వంశీయులారా! అల్లాహ్ (యెహోవా)కు దాస్యం చేయండి. ఆయన నాకూ ప్రభువే (దేవుడే) మీకూ ప్రభువే (దేవుడే), ఇతరులను అల్లాహ్ కు భాగస్వాములుగా చేసేవారికి అల్లాహ్ స్వర్గాన్ని నిషిద్ధం చేశాడు. వారి నివాసం నరకం. అటువంటి దుర్మార్గులకు సహాయం అందించేవాడెవడూ లేడు.**

**అల్లాహ్ 'ముగ్గురిలో ఒకడు' అని అన్న వారు నిశ్చయంగా అవిశ్వాసానికి పాల్పడినట్లే. వాస్తవానికి దేవుడు ఒక్కడే. మరొక దేవుడు లేడు. వారు గనక తమ ఈ మాటలను మానుకోక పోతే వారిలో అవిశ్వాసాని కి ఒడిగట్టిన వారికి వ్యధాభరిత మైన శిక్ష పడుతుంది. అయితే వారు అల్లాహ్ వైపునకు మరలరా? క్షమించు అని ఆయనను వేడుకోరా? అల్లాహ్ అమితంగా మన్నించేవాడు మరియు కరుణించే వాడూను".** (ఖుర్ఆన్:5:72-74)

## 1) యేసు స్వయంగా దేవుని(అల్లాహ్ ప్రభువు/ యెహోవా) వైపునకు పిలిచేవారు

అందుకు యేసు – **'ప్రధానమైనది ఏదనగా ఓ ఇస్రాయేలు వినుము మనదేవుడైన ప్రభువు (అల్లాహ్) అద్వితీయ ప్రభువు'.**

(మార్కు 12:29)

2. అందుకు యేసు– **'నీ దేవుడైన ప్రభువు (అల్లాహ్)నకు మ్రొక్కి ఆయనను మాత్రమే సేవించవలెను'.** (లూకా 4:8)

3. **'ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు. అతడు ఒకనికి ద్వేషించి యొకనిని ప్రేమించును. లేదా యొకని పక్షముగా నుండి యొకని తృణీకరించును.మీరు దేవునికి సిరికిని దాసులుగా నుండనేరరు'.**

(మత్తయి 6:24)

4. ...'నా సహోదరుల యొద్దకు వెళ్ళి – నా తండ్రియు మీ తండ్రియు నా దేవుడను మీ దేవుడునైన వాని (అల్లాహ్) యొద్దకు ఎక్కిపోవుచున్నానని వారితో చెప్పుమనెను.

(యోహాను 20:17)

యేసు కేవలం **"అల్లాహ్ ఒక్కడే దేవుడు"**అని చెప్పడమే కాదు ఆరాధించి, ఆచరించి చూపించారు.

## 2) యెహోవా (అల్లాహ్)నే యేసు ప్రార్థించేవారు.

1. ప్రజలందరూ బాప్తిస్మము పొందినప్పుడు యేసు కూడా బాప్తిస్మము పొంది ప్రార్థన చేయుచుండగా ఆకాశము తెరవబడి...

(లూకా 3:21)

2. ఆయన(యేసు) పెందలకడనే లేచి యింకను చాలా చీకటి యుండగానే బయలుదేరి అరణ్య ప్రదేశమునకు వెళ్ళి అక్కడ ప్రార్థన చేయుచుండెను. (మార్కు 1:35)

3.ఆయన (యేసు) ప్రార్థన చేయుటకు కొండకు వెళ్ళి దేవుని (అల్లాహ్‌ను) ప్రార్థించుటయందు రాత్రి గడిపెను. (లూకా 6:12)

## 3) అద్భుతాలు చేసేటప్పుడు సహితం యేసు అల్లాహ్‌ను ప్రార్థించేవారు

1. అందుకాయన (యేసు) ప్రార్థన వలననే గాని మరి దేని వలనైనను ఈ విధమైనది (భూతము) పదలిపోవుట అసాధ్యమని వారితో చెప్పెను. (మార్కు 9:29)

2. లాజరు విషయమై యేసు కన్నీటి ప్రార్థన చేసెను. (యోహాను 11:35-41)

## 4) కష్టకాలములో మరింత వేదనతో యేసు అల్లాహ్‌ను ప్రార్థించుచుండే వారు

1. కొంత దూరము సాగిపోయి నేల మీద పడి సాధ్యమైతే ఆ గడియ నా యొద్ద నుండి తొలగిపోవలెనని ప్రార్థించుచు.

(మార్కు 14:35)

2. ఆయన(యేసు) వేదన పడి మరింత ఆతృతగా ప్రార్థన చేయగా ఆయన చెమట నేల పడుచున్న గొప్ప రక్త బిందువుల వలె ఆయెను. (లూకా 22:44)

3. తిరిగిపోయి, యింతకు ముందు పలికిన మాటలనే యేసు పలుకుచు ప్రార్థించెను. (మార్కు 14:39)

## 5) శిష్యులను కూడా తండ్రి (అల్లాహ్)నే ప్రార్థించమని యేసు బోధించేవారు.

1. నీవు ప్రార్థన చేయునప్పుడు నీ గదిలోనికి వెళ్ళి తలుపువేసి రహస్యమందున్న నీ తండ్రికి (అల్లాహ్‌కు) ప్రార్థన చేయుము. అప్పుడు రహస్యమందు చూచు నీ తండ్రి (అల్లాహ్) నీకు ప్రతిఫలమిచ్చును. (మత్తయి 6:6)

2. అందుకాయన (యేసు) మీరు ప్రార్థన చేయునప్పుడు తండ్రి (అల్లాహ్) నీ నామము పరిశుద్ధ పరచబడుగాక...

(లూకా 11: 2-4)

3. మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు వేటిని అడుగుదురో అవి దొరికినవని నమ్మిన యెడల మీరు వాటినన్నింటినీ పొందుదురని వారితో చెప్పెను. (మత్తయి 21:22)

## 6) అల్లాహ్(ప్రభువు)కే కృతజ్ఞతా స్తుతులు యేసు చెల్లించేవారు.

1. ఆ గడియలోనే యేసు పరిశుద్ధాత్మ యందు బహుగా ఆనందించి – తండ్రీ (అల్లాహ్) ఆకాశమునకు, భూమికిని ప్రభువా,నీవు జ్ఞానులకును వివేకులకును ఈ సంగతులను మరుగు చేసి పసి బాలురకు బయలు పరచి నావని నిన్ను స్తుతించుచున్నాను.

(లూకా 10:21)

2.యేసు కన్నులు పైకెత్తి – తండ్రీ (అల్లాహ్) నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను.

(యోహాను 11:41)

3. ఆ యేడు రొట్టెలను ఆ చేపలను పట్టుకొని కృతజ్ఞతా స్తుతులు చెల్లించి వాటిని విరిచి తన శిష్యుల కిచ్చెను. శిష్యులు జన సమూహమునకు వడ్డించిరి (మత్తయి 15:36)

## 7) యేసు చేసిన కార్యములకు ప్రజలు అల్లాహ్(దేవుని)నే మహిమ పరిచేవారు.

1. మూగవారు మాటలాడుటయును. అంగ హీనులు బాగుపడుటయును. గ్రుడ్డి వారు చూచుటయును జనసమూహము చూచి ఆశ్చర్యపడి ఇశ్రాయేలు దేవుని (అల్లాహ్‌ను) మహిమపరచిరి. (మత్తయి 15:31)



2012.indd 10 10/9/12 12:30 PM

2. ...వారందరూ విభ్రాంతి నొంది – మనమీ లాంటి కార్యములను ఎన్నడును చూడలేదని చెప్పుకొనుచు, దేవుని (అల్లాహ్‌ను) మహిమ పరిచిరి. (మార్కు 2:21)

3. వెంటనే వాడు చూపు పొంది దేవునిని (అల్లాహ్‌ను) మహిమ పరచుచు ఆయన (యేసు)ను వెంబడించెను. ప్రజలందరూ అది చూచి దేవునికి (అల్లాహ్‌కు) స్తోత్రము చేసిరి. (లూకా 18:43)

## 8. తండ్రి గొప్పవాడు (అల్లాహు అక్బర్) అని యేసు స్పష్టంగా ఎలుగెత్తి ప్రకటించేవారు.

1. దాసుడు (యేసు) తన యజమాని(అల్లాహ్) కంటే గొప్పవాడు కాడు. పంపబడినవాడు (యేసు) పంపినవాని (అల్లాహ్) కంటే గొప్పవాడు కాదని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. (యోహాను 13:16)

2. ...యొక స్త్రీ ఆయనను చూచి – నిన్ను మోసిన గర్భమును నీవు కుడిచిన స్తనములును ధన్యములైనవని కేకలు వేసి చెప్పగా ఆయన (యేసు) – అవునుగాని దేవుని వాక్యము విని దానిని గైకొనువారు మరీ ధన్యులని చెప్పెను. (లూకా 11:27-28)

3. యేసు ... దేవుని (అల్లాహ్) సువార్త ప్రకటించుచూ గలిలయకు వచ్చెను. (మార్కు 1:14-15)

4. తండ్రి (యెహోవా) నా (యేసు) కంటే గొప్పవాడు. (యోహాను 14:28)

5. ... నా తండ్రి(అల్లాహ్) అందరికంటే గొప్పవాడు. (యోహాను 10:29)

## 9. యేసు బోధనలు విస్మరిస్తే కలిగే పర్యవసానం

1. నేను (యేసు) చెప్పు మాటల ప్రకారము మీరు చేయక – ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచుట ఎందుకు? (లూకా 6:46)

2. మరియు యీనా (యేసు) మాటలు విని వాటి చొప్పున చేయని ప్రతీవాడు ఇసుక మీద తన ఇల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని పోలియుండును. (మత్తయి7:26)

3. అప్పుడు– నేను (యేసు) మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్ద నుండి పొండని వారితోచెప్పుదును. (మత్తయి7:23)

## 10) అపార్థానికి గురియైన ఒకే ఒక్క యేసు బోధ

నేనును తండ్రియును ఏకమైయున్నామని వారితో చెప్పెను. (యోహాను 10:30)

తండ్రి (దేవుని) యందు నేను (యేసు)ను, నా (యేసు) యందు తండ్రి (దేవుడు)యు ఉన్నామని నమ్ముడి. (యోహాను 14:11)

యేసు చెప్పినది అస్తిత్వము విషయములో కాదని కేవలం ఆలోచనల విషయములోనే అని యేసు చెప్పిన మరికొన్ని వాక్యాలను బట్టి మనకు అర్థమవుతుంది.

### ఉదా: కొన్ని వాక్యాలు పరిశీలిద్దాం.

1. నేను (యేసు) నా తండ్రి (దేవుని) యందును మీరు (శిష్యులు) నా (యేసు) యందును, నేను (యేసు) మీ (శిష్యులు) యందును ఉన్నామని ఆ దినమున మీరెరుగుదురు. (యోహాను 14:20)

2. ...పరిశుద్ధుడైన తండ్రి, మనము (యేసు మరియు దేవుడు) ఏకమైయున్నలాగున, వారును (శిష్యులందరు) ఏకమై యుండునట్లు నీవు నాకనుగ్రహించిన నీ నామమందు వారిని కాపాడుము. (యోహాను 17:11)

3. వారి (శిష్యులు) యందు నేను (యేసు)ను, నా (ఏసు) యందు నీవు (దేవుడు)ను ఉండుట వలన వారు సంపూర్ణులుగా చేయబడి.... (యోహాను17:23)

పై వాక్యముల ప్రకారము శిష్యులు+యేసు + దేవుడు ఒకరి యందు ఒకరు అస్తిత్వములో ఏకమై యుంటే దేవుడు+ యేసుతో పాటు శిష్యులందరూ దైవత్వంలో భాగస్వాములైపోతారు. కాబట్టి ఆలోచనలోనే ఏకం కాగలరు. గాని అస్తిత్వములో ఏకం కాలేరన్నది నిర్వివాదాంశం.

## 11) యెహోవా (అల్లాహ్) ను వదలి ఇతరులను ఆరాధించడం వ్యభిచారము మరియు శాపగ్రస్తము. ఎందుకంటే???



1. నిన్ను సృష్టించిన వాడు నీకు భర్తయైయున్నాడు. సైన్యములకధిపతియగు యెహోవా (అల్లాహ్) అని ఆయనకు పేరు. (యెషయా 54:5)

2. యెహోవా (అల్లాహ్) ఈలాగు సెలవిచ్చుచున్నాడు. నరులను ఆశ్రయించి శరీరులను తన కాధారముగా చేసుకొనుచు తన హృదయమును యెహోవా (అల్లాహ్) మీద నుండి తొలగించు కొనువాడు శాపగ్రస్తుడు. (ఇర్మియా 17:5)

...“నీవు నీ దేవునిని (యెహోవాను) విసర్జించి వ్యభిచరించితివి.... (హోషేయ 9:1)

ప్రభువా (అల్లాహ్) నీవు దయాళుడవు క్షమించుటకు సిద్ధమైన మనస్సు గలవాడవు. (కీర్తన 86:5)

...అయినను నీవు అనేకులైన వితకాండ్రతో వ్యభిచారము చేసినను నా యొద్దకి తిరిగి రమ్మని యెహోవా సెలవిచ్చుచున్నాడు. (యిర్మియా 3:1)

### ప్రియ చదువరీ!

యేసు బోధనల వెలుగులో దేవుడు (తండ్రి/ప్రభువు / యెహోవా / అల్లాహ్) ఒక్కడే అని రూఢీ అయిన తర్వాత ఆలస్యమెందుకు? నేడే! ఇప్పుడే!! విరిగి నలిగిన హృదయంతో దేవుని తట్టు తిరుగుము. ఆజ్ఞాతిక్రమం (ముఖ్యంగా ప్రధానమైన ఆజ్ఞ మీరడం) వల్ల వచ్చిన గొప్ప పాపము నుండి క్షమించమని దేవునికి మొర పెట్టుము. అప్పుడు నీవును నీ ఇంటి వారును రక్షింప బడుదురు.

## 12) చివరిగా యేసు చేసే హెచ్చరిక!

1. ప్రభువా, ప్రభువా అని నన్ను (యేసును) పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు. (మత్తయి 7:21)

2. ... అల్లాహ్ (యెహోవా)కు భాగస్వాములుగా చేసే వారికి అల్లాహ్ స్వర్గాన్ని (నిత్య జీవాన్ని) నిషిద్ధం చేశాడు. వారి నివాసం నరకం. అటువంటి దుర్మార్గులకు సహాయం అందించేవాడెవడూ లేడూ. (దివ్య ఖుర్‌ఆన్ 5:72)

### యేసు బోధ ద్వారా తెలిసిన విషయం

సర్వ సృష్టికర్తయైన అల్లాహ్ (యెహోవా) ఒక్కడే ఆరాధనకు అర్హుడైన దేవుడు అన్న ప్రధానమైన యేసు యొక్క ఈ బోధను తృణీకరిస్తే పరలోక రాజ్యములో ప్రవేశింపరని స్పష్టమగుచున్నది.



2012.indd 11 10/9/12 12:30 PM

# మహా ప్రవక్త (స) స్మృతి

ప్రవక్తా! నీ వ్యక్తిత్వం
మహోన్నత శీల శిఖరం
సంపూర్ణ సత్యాల సంగమ తీర్థం.



మొక్కవోని నీ వజ్ర సంకల్పం
మదమెక్కిన మిథ్యావాదుల
మస్తకాలు వంచే వినయం

ఎంతటి చైతన్య గురుత్వులైనా
ఎగరలేవు నీ మూర్తి ముందు
ఎంతటి విజ్ఞా న విద్యుత్తులైనా
వెలగలేవు నీ దీప్తి ముందు

మెడ దించిన మానవత్వాన్ని మింటినంటించావు
వికటించిన విష సంస్కృతి తోక ముడిపించావు
ప్రతిఘటించిన పశుబలాన్ని శాంతి తంత్రితో జయించావు
కసాయి గుండె రసార్ద్రం కాగా
కళ్ళతో కరుణ కురిపించావు
విద్వేష విధ్వస్త జగత్తుకు
విశ్వ ప్రేమ సందేశం విన్పించావు

ఆ సందేశం మా ఆశయాలకు పునాదిగా మారాలి
మా అంతరంగాల కల్మశాలను కడిగేసే
జమ్‌జమ్ జలధిగా పొంగాలి
సౌహార్ధవాహిని రూపొందాలి
సత్య సుధారుులు సాగి సాగి
లోక శాంతిని తెచ్చి పెట్టాలి

ఆ దయా ధార ప్రవహించనిదే లోకాభిరామం సిద్ధించదు
జీవధాత్రి నుదుటికంటిన పంకం ప్రక్షాళితం కాదు

తడబడుతున్న పాంథుల పాదాలకు
తరుణోదయ పథానివి నీవు
దిక్కుమాలిన అంధకారతీరాలకు
దీపస్తంభానివి నీవు
లోకులు కాకులై నిన్ను పరహసించినా
నీ విపంచిక రవళిస్తుంది
చీకటి బ్రతుకుల కీకాటవిలో
నీ అమృతవాణి వినిపిస్తుంది.

**- అబుల్ హసన్**

# పరోక్ష నింద

జనారణ్యంలో చూశాను నేను
వికారంగా వింత పశువులా ఉన్న వ్యక్తిని
నిండు సభలో కూర్చుని
తింటున్నాడు తన సోదరుని మృతకళేబరాన్ని
చేత్తో పట్టుకుని.




అన్నాను నేను
బాగుందా మిత్రమా అని.
సమాధానమొచ్చింది
చేదు బాబోయ్ చేదని.
అయినా నాకిష్టం
అది చేదు (చెడు) గనక
ఆపైన – నా సోదరుని శవం గనక.

అన్నాను నేను
అరవిందాన్ని చేత పట్టుకున్నావు
ఆదియేమొ వీధిలో విసిరేసావు
అందాల రేకులను చిదిమేశావు
అది పువ్వు కాదు, నీ సోదరుని మానం అని.
మధుపాత్రికను చేతపట్టుకున్నావు
కటువుగా అధరాలకు హత్తుకున్నావు
అలవోకగా తాగి విసిరేశావు
అది పాత్ర కాదు నీ సోదరుని కీర్తి అని.
అన్నాను నేను
విను దేవుడేమంటున్నాడో? అని –
**"ఓ విశ్వసులారా! ఒండొకరికి చెడ్డ బిరుదులు ఇచ్చుకోకండి. విశ్వసించిన తర్వాత తన సోదరుణ్ణి చెడ్డ పేరుతో అవమానించ డం చాలా పాపం.....**
**ఓ విశ్వాసులారా! అతిగా అనుమానించటానికి దూరంగా ఉండండి. కొన్ని అనుమానాలు పాపాల క్రిందికి వస్తాయి. కూపీలు లాగకండి. మీలో ఎవరూ ఇంకొకరి గురించి వీపు వెనకాల చెడుగా (చాడీలు) చెప్పుకోకూడదు. ఏమిటి, మీలో ఎవరయినా చచ్చిపోయిన మీ సోదరుని మాంసాన్ని తినటానికి ఇష్ట పడతారా? చూడండి, స్వయంగా మీరు దీన్ని ఏవగించు కుంటున్నారు. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. నిశ్చయంగా అల్లాహ్ పశ్చాత్తాపాన్ని స్వీకరించేవాడు, కరుణించేవాడూను".**
(హుజురాత్: 12)



2012.indd 12 10/9/12 12:30 PM




# ప్రముఖ హదీసువేత్తలు

అనువాదం - ముహమ్మద్ అజీజుర్రహ్మాన్

**1.ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మతుల్లై)**

ధార్మిక జగత్తులో పీఠాలుగా, మార్గదర్శకులుగా పరిగణింబడే నలుగురు ఇమాములో ఈయన ఒకరు. ఈయన అసలు పేరు అబూ అబ్దుల్లాహ్ అహ్మద్ బిన్ ముహమ్మద్ బిన్ హంబల్ షైబానీ. హిజ్రీ 174వ సంవత్సరం రబీవుల్ అవ్వల్ నెలలో జన్మించారు. హిజ్రీ 241, రబీవుల్ అవ్వల్ నెల 12వ తేదీ శుక్రవారం నాడు బాగ్దాద్‌లో కాలధర్మం చెందారు. ధర్మమార్గంలో కఠినాతికఠినమైన పరీక్షల్ని ఎదుర్కొని, కదలని కొండలా స్థయిర్యాన్ని ప్రదర్శించిన గొప్ప విద్వాంసులు. ఈయనకు 10లక్షల హదీసులు కంఠస్థం అయి ఉండేవి. ఈయన మరణించిన రోజున 20వేల మంది క్రైస్తవులు, యూదులు, పారసీకులు ధర్మపరివర్తన చెంది ఇస్లాం పరిధిలోకి వచ్చారని అనబడుతోంది.

**2. ఇమామ్ ముహమ్మద్ బిన్ ఇస్మాయీల్ బుఖారీ (రహ్మతుల్లై)**

హదీసు విద్యలో ఈయన హదీసువేత్తలందరికీ ఇమామ్‌గా పరిగణించబడతారు. పూర్తి పేరు అబూ అబ్దుల్లాహ్ ముహమ్మద్ బిన్ ఇస్మాయీల్ బిన్ ఇబ్రాహీమ్ బిన్ ముగీరా బిన్ బర్దిజ్బాహ్ జూఫీ బుఖారీ. ప్రస్తుత ఉజ్బెకిస్తాన్‌లోని బుఖారాలో హిజ్రీ 194వ సంవత్సరం షవ్వాల్ మాసంలో జన్మించారు. హదీసుల సంకలనం కోసం ప్రపంచంలో విస్తృతంగా పర్యటించారు. హదీసు విద్యకు సంబంధించినంత వరకు ఈయన 'దేవుని చిహ్నం'గా భావించబడేవారు. ఆయన సంకలనం చేసిన హదీసు గ్రంథం "అల్ జామె అస్సహీహ్" దివ్య ఖుర్‌ఆన్ తరువాత ఇస్లాం జగత్తులో అత్యంత ప్రామాణికమైన గ్రంథంగా పరిగణించబడుతోంది. ఈయన హిజ్రీ 256వ సంవత్సరం ఈదుల్ ఫిత్ర్ రాత్రి సమర్‌ఖండ్‌లో తనువు చాలించారు.

**3.ఇమామ్ ముస్లిం బిన్ హజ్జాజ్ (రహ్మతుల్లై)**

ఈయన ప్రఖ్యాత హదీసు ఇమాములలో ఒకరు. పూర్తిపేరు ముస్లిం బిన్ హజ్జాజ్ ఖుషైరీ నీసాపూరీ. ఈయన హిజ్రీ శకం 204లో మష్‌హద్ నగరానికి సమీపంలో వున్న నీసాపూర్ పట్టణంలో జన్మించారు. ప్రస్తుతం ఈ స్థలం ఈరాన్‌లో ఉంది. ఈయన సంకలనం చేసిన 'సహీహ్ ముస్లిం' గ్రంథం ప్రపంచంలో 'సహీహ్ బుఖారీ' తరువాత రెండో ప్రామాణిక హదీసుల సంకలనంగా పరిగణించబడుతు న్నది. ఈయన ఇమామ్ బుఖారీతో సహా అనేకమంది అగ్ర ఇమాముల ద్వారా హదీసులు విన్నారు. హదీసు విద్యార్జన కోసం ఇరాఖ్, హిజాజ్ ప్రాంతాలలో పర్యటించారు. హిజ్రీ 271లో మరణించారు.

**4. ఇమామ్ అబూదావూద్ సులైమాన్ బిన్ అష్‌అస్ (రహ్మతుల్లై)**

ఎన్నదగ్గ హదీసువేత్తలలో ఈయన కూడా ఒకరు. పూర్తి పేరు అబూదావూద్ సులైమాన్ బిన్ ఇస్‌హాఖ్ అజ్‌దీ సజిస్తానీ. 'సునన్ అబూదావూద్' ఈయన విరచితమే. ఈయన హిజ్రీ 276 షవ్వాల్ నెల 15వ తేదీ శుక్రవారం నాడు తన నిజప్రభువు వద్దకు చేరుకున్నారు. హదీసు విద్యలో సాటిలేని మేటి. ఈ విద్య ఆయనకు కొట్టిన పిండి అనీ, హజ్రత్ దావూద్ అలైహిస్సలాం ముందు ఉక్కు ఎలా మెత్తబడిపోయిందో అలాగే హజ్రత్ అబూదావూద్ ముందు హదీసు విద్య సులువై పోయిందని మేధావులు కొనియాడారు. మహాప్రవక్త (స) వారి ఐదు లక్షల ప్రవచనాలను తాను లిఖించా ననీ, తాను వ్రాసిన సునన్ గ్రంథంలోని హదీసులు ఆ ఐదు లక్షల హదీసుల్లో కొన్ని మాత్రమేనని ఆయన అంటుండేవారు.

**5. ఇమామ్ అబూ ఈసా ముహమ్మద్ బిన్ ఈసా తిర్మిజీ (రహ్మతుల్లై)**

ఇమామ్ బుఖారీ (ర) గారి శిక్షణలో పోత పోయబడిన ప్రియ శిష్యులలో ఇమామ్ తిర్మిజీ ఒకరు. ఉజ్బెకిస్తాన్‌లోని తిర్మిజ్ అనే పట్టణంలో హిజ్రీ 209లో జన్మించారు. 'జామె తిర్మిజీ' అనే గ్రంథాన్ని సంకలనం చేశారు. ఇందులో సుమారు 4 వేల హదీసులున్నాయి. తన గురువర్యులైన ఇమామ్ బుఖారీ (ర) మరణంపై ఈయన అమితంగా దుఖించారు. ఆ దుఖంలోనే ఆయన కంటి చూపు పూర్తిగా పోయింది. చాలా కాలం పాటు అంధులుగానే ఉండి, హిజ్రీ 279లో తన నిజ నేస్తాన్ని చేరుకున్నారు.

**6. ఇమామ్ అబూ అబ్దుర్రహ్మాన్ అహ్మద్ బిన్ షుఐబ్ నసాయి (రహ్మతుల్లై)**

ఖురాసాన్‌లోని 'నసా' పట్టణంలో హి.శ. 215లో ఇమామ్ నసాయి పుట్టారు. హదీసు విద్యలో నిష్ణాతులు. హదీసులను కంఠస్థం చేసుకోవటంలో దిట్ట. అందుకే హాఫిజె హదీస్‌గా పిలువ బడ్డారు. సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిం గ్రంథాల తరువాత చాలా తక్కువ బలహీన (జయీఫ్) ఉల్లేఖనాలు గల హదీసు సంకలనాల్లో ఇమామ్ నసాయి గారి 'సునన్' ఒకటి. ఈయన ఈజిప్టులో కొంత కాలం స్థిరపడిన తరువాత డెమాస్కస్‌కు ప్రస్థానం చేశారు. అక్కడి నుంచే "అల్ ఖసాయిస్ ఫీ ఫజ్లె అలీ -రజి" అనే రచన చేశారు. దీనిపై తీవ్ర విమర్శల వెల్లువ పెల్లుబికింది. విమర్శకులు ఆయనపై విరుచుకుపడ్డారు. అనంతరం ఆయన మక్కా నగరానికి చేరుకున్నారు. మక్కాలోనే హి.శ. 303లో తనువు చాలించారు.

**7. ఇమామ్ ముహమ్మద్ బిన్ యజీద్ బిన్ మాజా (రహ్మతుల్లై)**

ఇబ్నె మాజాగా సుప్రసిద్ధులు. హి.శ. 207లో ఖజ్వీనీలో జన్మించారు. ఈయన సునన్ అను గ్రంథాన్ని రచించారు. ఈయన ఇమామ్ మాలిక్ సహవాసుల నుండి హదీసులను విన్నారు. ఇమామ్ మాలిక్ శిష్యునిగా అధ్యయనం చేశారు. ఈయన ద్వారా భారీ సంఖ్యలో జనులు హదీసులను ఉటంకించారు. ఈయన హదీసులలో బలహీన (జయీఫ్) ఉల్లేఖనాలు అనేకం ఉన్నాయి. ఇమామ్ ఇబ్నె మాజా హి.శ. 273 రమజాన్ నెలలో మరణించారు.



2012.indd 13 10/9/12 12:30 PM

## ఖుర్‌ఆన్ అంటే ఏమిటి?

'ఖుర్‌ఆన్' (పఠించడం) అన్న అరబీ పదం నుండి వ్యుత్పత్తి అయిన 'ఖుర్‌ఆన్' అన్న పదానికి అర్థం 'అనునిత్యం పఠించబడేది' అని. మానవాళి మార్గదర్శనం కోసం దైవం ప్రసాదించిన ఖుర్‌ఆన్ గ్రంథం 23 సంవత్సరాల వ్యవధిలో దశలవారీగా వాక్యాలు, అధ్యాయాల చొప్పున దైవదూత జిబ్రీల్ (అ) ద్వారా ప్రవక్త ముహమ్మద్(స) కు అందజేయబడింది. ముహమ్మద్ (స) దైవవాక్యాలు అందీ అందగానే కంఠస్థం అయిపోయేవి. ఆయన అనుచరులు విన్నది విన్నట్లుగా వ్రాయటమే కాక అప్పటికప్పుడు సరిచూసుకునేవారు. ముహమ్మద్ ప్రవక్త(స) ఏనాడూ విద్యనభ్యసించలేదు. 'ఖుర్‌ఆన్' అంతటి గొప్ప గ్రంథాన్ని రచించటం కాదు కదా కనీసం తన స్వంత పేరు కూడా వ్రాయడమూ, చదవడమూ ఆయనకు రాదు. ఖుర్‌ఆన్‌లోని 114 అధ్యాయాలలో (సూరా లలో) ఒక్క పదం కూడా గత 14 శతాబ్దాల లో మార్పులు చేర్పు లకు గురి కాలేదు. ఇన్నేళ్ళుగా ఏమాత్రం మార్పు చేర్పులకు గురికాని గ్రంథంగా ప్రపంచ గ్రంథాలలో దీనికో ప్రత్యేక స్థానం ఉంది.

## ఖుర్‌ఆన్‌లో ఏముంది?

ముస్లిముల ధర్మాచరణకు ఖుర్‌ఆన్ ప్రధాన వనరు. మనిషి జీవితానికి సంబంధించిన అన్ని రంగాలకు అంటే జ్ఞానం, ధర్మసిద్ధాంతాలు, ఆరాధనలు, ధర్మశాస్త్రం, మానవ హక్కులు, రాజకీయ, ఆర్థిక, సామాజిక నియమాలు ఇలా ఎన్నో విషయాల గురించి అందులో పథ నిర్దేశం ఉంది. అన్నిటికన్నా ప్రధానంగా ఖుర్‌ఆన్ మానవులు దైవంతో కల అనుబంధం మెరుగు పరచుకోవటం పైన దృష్టి కేంద్రీకరిస్తుంది.

## ఖుర్‌ఆన్ కాక వేరే గ్రంథాలు ఉన్నాయా?

ఖుర్‌ఆన్ తర్వాత ముఖ్యమైనది 'సున్నత్'. ఇందులో ప్రవక్త ముహమ్మద్(స) ఆచరణలు ఉంటాయి. ప్రవక్త(స) చెప్పినవి, ఆమోదించినవి యథాతథంగా నివేదించే గ్రంథం 'హదీసు'. సున్నత్‌ను నమ్మడం అన్నది ధర్మ విశ్వాసంలో ఒక ముఖ్య భాగం.



# ఇస్లాం, ముస్లింల గురించి అవగాహన-2

## ప్రవక్త(స) ప్రవచనాలు ఎలా ఉంటాయి?

ప్రవక్త(స) సెలవిచ్చిన కొన్ని విషయాలు:

- ఇతరులపై కరుణ చూపనివానిపై దైవం కూడా కరుణ చూపడు.'
- 'తనకు ఏది కావాలని కోరుకుంటాడో అలాంటిది తన సోదరుడి కోసం కోరుకోని వాడు నిజ మైన ముస్లిం కాజాలడు.'
- 'పొరుగువాడు ఆకలితో అలమటిస్తుండగా తాను కడుపు నిండా తినేవాడు ముస్లిం కాజాలడు.'
- 'సత్యసంధత, నిజాయితీగల వ్యాపారి దైవప్రవ క్తలు, అమరవీరుల సరసన చేరతాడు.'
- 'బలవంతుడంటే ప్రత్యర్థిని అలవోకగా క్రింద పడవేయగల వాడని కాదు. తన కోపాన్ని నిగ్రహించుకోగలవాడే నిజమైన బలవంతుడు.'
- 'మీ రూపం, ఆకారాలను బట్టి దైవం తీర్పు చెప్పదు. ఆయన మీ అంతరంగాలను, సత్కార్యాలను బేరీజు వేసి తీర్పునిస్తాడు.'
- 'ఒక వ్యక్తి చాలా దూరం నడవటం వల్ల దప్పికగొన్నాడు. ఓ దిగుడు బావిని చేరి అందులోకి దిగి కడుపార నీరు త్రాగాడు. ఆ తరువాత బావిపైకి వచ్చాడు. అక్కడ ఒక కుక్క దాహం తీర్చు కోవడానికి బురద నేలను నాకడం అతని కంట పడింది. తాను నీళ్ళు తాగక ముందు అనుభవించిన దప్పిక ఆ కుక్క కూ కలుగుతోందని అతడు భావించాడు. దాంతో అతడు మళ్ళీ దిగుడు బావిలోకి దిగి తన బూట్లలో నీరు నింపుకొచ్చి తాగడానికి కుక్కకు పెట్టాడు. ఆ ఒక్క చర్య వల్ల దేవుడు అతడి పాపాలన్నింటినీ క్షమించేశాడు. అప్పుడు ప్రవక్త(స) గారిని శిష్యులు 'ఓ దైవ ప్రవక్తా, జంతువుల పట్ల దయతో ఉన్నా మాకు పరలోకంలో ప్రతిఫలం లభిస్తుందా' అని అడిగారు. అప్పుడాయన "ఏ ప్రాణి పట్ల దయ చూపినా ప్రతిఫలం ఉంటుందని" జబాబు ఇచ్చారు. (బుఖారి,ముస్లిం,తిర్మిజీ, బైహఖీ)

**ఇస్లాం ఐదు మూలస్థంభాలు:**

1) షహాదత్ (విశ్వాసం ప్రకటించడం) 2) నమాజ్ 3) జకాత్ (అవసరార్థులకు దానధర్మాలు) 4) ఉపవాసాలు 5) హజ్ చేయడం (స్తోమత కలిగినవారు)

**1. షహాదత్ (విశ్వాసం ప్రకటించడం)**

షహాదత్ అంటే, 'అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడని ముహమ్మద్(స) అల్లాహ్ ప్రవక్త అని సాక్ష్యం పలకడం.

**2. నమాజ్** రోజుకు ఐదుసార్లు విధిగా చేయాల్సిన ప్రార్థనల పేరు 'నమాజ్' లేక సలాత్. నమాజ్ అన్నది దైవానికి, మనిషికి మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని కుదురుస్తుంది. ఇస్లాం ధర్మంలో పీఠాధిపతులంటూ, పూజారులంటూ ఎవరూ ఉండరు. మస్జిదులో నమాజ్ చేయటానికి వచ్చిన వారిలో నుండి ఖుర్‌ఆన్ బాగా తెలిసిన వారెవరినైనా నమాజుకి నేతృత్వం వహించ మని మిగితావారు కోరుతారు. నమాజులో ఖుర్‌ఆన్‌లోని ఆయత్‌ల పఠనం ఉంటుంది. వాటిని అరబీ భాషలోని 'అసలు పాఠం' నుండే చెప్పాల్సి ఉంటుంది. అయితే వ్యక్తిగత కోరికలు దైవంతో నమాజ్ తర్వాత కూడా మాతృ భాషలో వ్యక్తపరచవచ్చు.

నమాజు సూర్యోదయం, మిట్టమధ్యాహ్నం, నడి మధ్యాహ్నం, సూర్యాస్తమయం, రాత్రివేళ – ఇలా రోజుకు ఐదుసార్లు విధిగా చేయాల్సి ఉంటుంది.



2012.indd 14 10/9/12 12:30 PM



ఆ ప్రార్థనలన్నీ ప్రతిరోజూ నియతిని నిర్ధారిస్తాయి. సామూహికంగా చేసే నమాజుకు ప్రాధాన్యత ఉన్నప్పటికీ, ముస్లిము ఒంటరిగానైనా, ఎక్కడైనా (పొలంలో, కార్యాలయంలో, కార్మాగారంలో, విద్యాలయాలలో...) నమాజు చేసుకోవచ్చు. ముస్లిం దేశాలను సందర్శించే వారు ముస్లిముల దైనందిన జీవితంలో నమాజుకు ఇచ్చే ప్రాధాన్యతను చూసి ఆశ్చర్యపోతుంటారు.

### 3. జకాత్:

ప్రపంచంలోని సమస్త వస్తురాసులు అల్లాహ్‌కు చెందినది. మనుషులు వాటిని అమానతు (ట్రస్ట్) గానే ఉంచుకోవాలి. జకాత్‌కు అర్థం 'శుద్ధి' 'అభివృద్ధి' అని. అవసరార్థుల కోసం మన వద్ద ఆస్తిలో కొంత భాగాన్ని తీసి సాయం చేయడం వల్ల ఆ సంపద పరిశుద్ధమవుతుంది. బాగా పెరిగిపోయిన చెట్టు కొమ్మలను నరికివేసి దాని సమతుల్యానికి, సక్రమ ఎదుగుదలకు ఎలాగైతే తోడ్పడతామో అలాగే సంపద బాగా పెరిగిపోయినప్పుడు అందులో కొంత భాగం తీసి సమతుల్యానికి, వృద్ధికి పాటుపడాలి.

ప్రతి ముస్లిం తన జకాత్‌ను వ్యక్తిగత బాధ్యతగా లెక్క చేస్తాడు. తన సంపద నుంచి ప్రతి సంవత్సరం రెండున్నర శాతం దాన ధర్మాల కోసం జకాత్ తీస్తాడు.

ఉదార స్వభావులు అంతకు మించి వీలయినంత ఎక్కువ కూడా సదఖాగా ఇస్తారు. అయితే దానిని గుప్తంగా ఇస్తారు. దీనిని ఐచ్ఛిక దానం అని విస్తృతార్థంలో కూడా భావించవచ్చు. ప్రవక్త(స) ఇలా అన్నారు: "సోదరుడితో చిరునవ్వు పంచుకోవడం కూడా దానం (మంచితనం) అవుతుంది."

### 4. ఉపవాసం:

ప్రతి సంవత్సరం రమజాన్ నెలంతా ముస్లిములు ఉషోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసాలు పాటిస్తారు. ఆ సమయంలో భోజనం, నీరు, ధర్మసమ్మతమయిన లైంగిక వాంఛలకు దూరంగా ఉంటారు. జబ్బు వడ్డవారు, దూర ప్రయాణంలో ఉన్నవారు, గర్భవతులు, పాలిచ్చే తల్లులకు తమ ఉపవాస వ్రతాన్ని వాయిదా వేసేందుకు అనుమతి ఉంది. ఒకవేళ అనారోగ్యం వల్ల విడిచిన ఉపవాసాన్ని స్వయంగా పూర్తి చేయలేని స్థితిలో ఉంటే, అలాంటి వారు ఉపవాసాలు విడిచినన్ని రోజులపాటు బీదవారికి భోజనం పెట్టాలి. పిల్లలు యవ్వన దశకు చేరుకున్న పుటి నుంచి ఉపవాస వ్రతాన్ని పాటించాలి. ఉపవాస వ్రతం అన్నది ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ అది ప్రధానంగా స్వయం సంస్కరణకు ఉత్తమ విధానం. అన్నపానీయాలకు కొంతకాలం దూరమవుతే, ఉప వాసం పాటించే వ్యక్తికి ఓపిక, ఆత్మనిగ్రహాలతో పాటు ఆకలితో అలమటించేవారి పట్ల సానుభూతి కలుగుతుంది. అంతేకాక అతడు ఆధ్యాత్మికంగా ఉన్నతిని సాధిస్తాడు.

### 5. హజ్ (కాబా ప్రయాణం):

ఆరోగ్యము, ఆర్థిక స్తోమత గలిగిన ప్రతి ముస్లిం మక్కాకు హజ్ యాత్ర చేయడం విధి. ప్రతి సంవత్సరం మక్కాకు పాతిక లక్షల మందికి పైగా ముస్లింల ప్రపంచం నలుమూలల నుంచి హజ్‌కు వెళుతుంటారు. అక్కడ వివిధ దేశాల ప్రజలు ఒకరినొకరు కలుసుకునే అవకాశం కూడా లభిస్తుంది. హజ్ చేసే నెలలోనే కాక యాత్రికులు సంవత్సరం పొడుగునా మక్కా నగరాన్ని సందర్శిస్తారు. కాని సంవత్సరంలో ఒకేసారి వచ్చే హజ్ సమయంలో సందర్శకులు ప్రత్యేకంగా హజ్ ఉద్దేశంతో వస్తారు. ముస్లిం క్యాలండర్ (చాంద్రమానం) ప్రకారం 12వ నెలలో హజ్ అవకాశం వస్తుంది.

ఇది చాంద్రమానం ప్రకారం నిర్ధారించబడుతుండడం వల్ల కొన్నేళ్ళు వేసవి కాలంలో, మరికొన్నేళ్ళు వర్షాకాలంలో, ఇంకొన్నేళ్ళు చలికాలంలో హజ్ తటస్థిస్తుంది. హజ్ యాత్రికులు అందరూ రెండేరెండు తెల్ల వస్త్రాలు ధరించి, ఎలాంటి ఆడంబరాలు లేకుండా, హోదా, అంతస్తు, భాష వంటి తేడాలు లేకుండా దైవం ముందు సమానులుగా నిలబడతారు.

హజ్ యాత్రలో పాటించే విధులు ఇబ్రాహీం (అ) కాలం నుంచి వస్తున్నాయి. అందులో కాబా చుట్టూ ఏడు సార్లు ప్రద క్షిణం చేయడం, ఇబ్రాహీం(అ)సతీమణి హాజిరా నీటి కోసం వెతికిన సఫా, మర్వా కొండల మధ్య ఏడు సార్లు అటూఇటూ వెళ్ళి రావడం ఉన్నాయి. ఆ తరువాత హజ్ యాత్రికులు అందరూ ఒకేసారి అరఫాత్ మైదానంలో నిలబడి తమ తప్పులను క్షమించమని దైవాన్ని ప్రార్థిస్తారు.

### ఇస్లాం పరమత సహనం బోధిస్తుందా?

దివ్యఖుర్‌ఆన్‌లో ఇతర ధర్మాల వారి గురించి ఇలా ఉంది: "ఎవరైతే ధర్మం విషయంలో మీతో యుద్ధం చేయరో మిమ్మల్ని మీ ఇళ్ళ నుండి వెళ్ళగొట్టరో, వారిపట్ల మీరు మంచిగా న్యాయంగా వ్యవహరించటాన్ని అల్లాహ్ నిరోధించడు. అల్లాహ్ సత్కార్యాలు చేసేవారిని ప్రేమిస్తాడు."

(దివ్యఖుర్‌ఆన్ 60:8)

అల్ప సంఖ్యాకులైన ముస్లిమేతరులను సంరక్షించడం ఇస్లాం చట్టం ప్రకారం ముస్లిముల కర్తవ్యం. అందుకనే ఇస్లామీయ దేశాలలో ముస్లిమేతరుల ప్రార్థనా స్థలాలు వెలిశాయి. ఇతర మతాల వారి పట్ల ముస్లిములు సహనభావం పాటించారనేందుకు చరిత్రలో అనేక ఉదాహరణలున్నాయి. ఖలీఫా ఉమర్ (ర) 634 సంవత్సరం జెరూసలెంలోకి ప్రవేశించినప్పుడు ఆ నగరంలో అన్ని ధర్మాల వారికి తమదైన రీతిలో ప్రార్థించుకునే స్వేచ్ఛ ఇవ్వబడింది. (ఆ కాలంలో ఇంకెవ్వరూ ఇలా ఒప్పుకునే వారు కాదు.)

ముస్లిమేతర మైనారటీలు తమ కుటుంబ వివాదాలు పరిష్కరించుకునేందుకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసుకునే అనుమతి కూడా ఇస్లామీయ చట్టం ప్రసాదిస్తుంది.

**(ఇంకా ఉంది)**



2012.indd 15 10/9/12 12:30 PM












# ipc వార్తలు




ఐపిసి ఆధ్వర్యంలో ఈ నెల జరిగిన కార్యక్రమాల్లో ముఖ్యమైనవి మూడు. 21-09-212 వ తేది శుక్రవారం ప్రవక్త మహనీయులు ముహమ్మద్ (స) వారి వ్యక్తిత్వాన్ని తెలిపర్చే కరపత్రాన్ని పంచే కార్యక్రమం జరిగింది. 27-09-2012 తేది మంగళవారం సులైమాన్ రుహైమానీ ఖుర్ఆన్ పోటీల్లో పాల్గొన్నవారిని సన్మానించడం జరిగింది. 29-09-2012 తేది శనివారం కువైట్ ఖాలిదియ్యా యూనివర్సిటీలో వివిధ భాషలు మాట్లడేవారి కోసం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో అదే యూనివర్సిటీలో పని చేసే 53మంది తెలుగు సోదరులతో కలిసి కూర్చునే, మాట్లాడే అవకాశం కూడా దక్కింది. ఈ సందర్భంగా ఏర్పాటయిన ప్రోగ్రాములో ఐపిసి ప్రబోధకులు షేక్ ముహమ్మద్ బిలాల్ గారు ఖుర్ఆన్ వాక్యాలను అనువాదంతో విన్వించగా, సోదరులు షేక్ రియాజ్ **'విశ్వంలోనే విశిష్టమయినది నా దేశం'** అంటూ మధురమయిన స్వరంతో శ్రోతల్ని అలరించారు, **నెలవంక** సంపాదకులు సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉమ్రీ **'మానవ జీవిత లక్ష్యం'** అనే అంశం మీద పవర్ పాయింట్ ను ప్రదర్శించగా, **'మన నిజ దైవం ఎవరు?'** అన్న అంశంపై ఐపిసి ప్రబోధకులు మౌలానా షేక్ హబీబుర్రహ్మాన్ గారు ప్రసంగించారు. ఆద్యంతం ఎంతో ఆహ్లాదంగా సాగిన ఈ కార్యక్రమానికి సోదరులు ముహమ్మద్ హుసైన్ బొర్రా గారు కన్వీనర్‌గా వ్యవహరించారు.



2012.indd 16 10/9/12 12:30 PM

# ప్రథమ ఖలీఫా హజ్రత్ అబూ బకర్ (ర) -2

మూలం: మౌలానా అబ్దుల్ హఫీజ్ మదనీ

దైవ అంతిమ ప్రవక్త ముహమ్మద్ (స) వారి మరణానంతరం హిజాజ్ ప్రాంతాన్ని వదలి అరబ్బు మొత్తంలో సత్య మార్గం నుండి విముఖతా పవనాలు ఉపద్రవ రూపం దాల్చాయి. అవి –

1) వానపాములాంటి కొందరు తమల్ని తాము ప్రవక్తలుగా ప్రకటించుకున్నారు. తులైహా అసదీ, సజాహ్ బిన్త్ హారిసా, (స్త్రీ) యమన్ దేశానికి చెందిన ఆస్వద్ అన్సీ మరియు యమామా ప్రాంతానికి చెందిన ముసైలమా కజ్జాబ్.

2) అరబ్బు తెగలు కొన్ని ఇస్లాం నుండి వైదొలిగి ఇస్లామీయ పరిపాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాయి.

3) కొన్ని అరబ్బు తెగలు జకాత్ ఇవ్వడానికి నిరాకరించాయి. వీరందరికి 'ధర్మభ్రష్టు'లంటారు. అటువంటి క్లిష్ట స్థితిలో హజ్రత్ అబూ బకర్ (ర) గారు వజ్ర సంకల్పాన్ని, అనితర సాధ్య ధైర్య సాహసాల్ని ప్రదర్శించారు. వారందరికి వ్యతిరేకంగా జిహాద్ ప్రకటన చేశారు. జకాత్ ఇవ్వ నిరాకరిమచిన వారినుద్దేశించి – **"అల్లాహ్‌సాక్షి! వీరు గనక ప్రవక్త (స) వారి కాలంలో జకాతుగా ఇస్తూ ఉన్న ఒంటె త్రాడుని ఇవ్వడానికి నిరాకరించినా నేను వారితో పోరాడుతాను"** అన్నారు.

హజ్రత్ అబూబకర్ (ర) గారు ధర్మభ్రష్టులతో యుద్ధం చేయడానికి 11 సైన్యాలను తయారు చేసి వారి అనుభజ్ఞులయిన సేనాధికారులను నియమించి, వారిని వివిధ ప్రాంతాల వైపునకు సాగనంపారు. ప్రతి సైన్యం తమ తమ ప్రాంతంలో ధర్మభ్రష్టులను చిత్తు చేసి విజయకేతనం ఎగుర వేసి స్పష్టమయిన విజయం సాధించారు. దాదాపు ప్రజలంతా ఇస్లాం ధర్మంపై తిరిగి వచ్చారు, జకాత్ ఇవ్వడానికి నిరాకరించినవారు ఇవ్వడానికి సిద్ధమయ్యారు.

**యమామా యుద్ధం:** సేనాధిపతి అయిన ఖాలిద్ బిన్ వలీద్ (ర) మరియు ఇతర సేనాధిపతుల నేతృత్వంలో అసత్య ప్రవక్తల వైపు బయలుదేరారు సత్య సమర యోధులు. అసత్య ప్రవక్త సేనలలో ముసైలమా బిన్ కజ్జాబ్ సైన్యం అతి పెద్దది. ఖాలిద్ బిన్ వలీద్ తన సైన్యంతో భీకరకంగా పోరాడి అతన్ని ఓడించారు. ఈ యుద్ధంలో ముసైలమా బిన్ కజ్జాబ్‌తోపాటు అతని అనుయాయులు 10 వేల మంది మరణించగా, ముస్లింలో 1000 మంది అమరగతులయ్యారు. షహీద్ అయిన ముస్లింలలో అత్యధిక శాతం ఖుర్‌ఆన్‌ను కంఠస్థం చేసుకున్నవారే. ఈ యుద్ధాన్ని యమామా యుద్ధం అంటారు.

ధర్మభ్రష్టులకు వ్యతిరేకంగా సాగిన పోరాటాల్లో అస్వద్ అన్సీ కూడా చచ్చాడు. తులైహా అసదీ పరాజయం పాలయి పారి పోయాడు. ఆ తర్వాత మళ్ళీ ఇస్లాం స్వీకరించాడు. సజాహ్ బిన్ హారిసా, (స్త్రీ) ఖాలిద్ బిన్ వలీద్ (ర) వస్తున్నారని విని తన తెగలోకి పారిపోయి అనామకంగా జీవించనారంభించింది. ఇలా ఒక సంవత్సరపు వ్యవధిలోనే హజ్రత్ అబూ బకర్ (ర) గారు పూర్తి అరబ్బు భూభాగం నుండి, అసత్య కంపుని, ధర్మ భ్రష్ట కుళ్ళుని నిర్మూలించారు. ముస్లిం సముదాయాన్ని ఘోర విపత్తు నుండి, చెల్లాచెదురవడం నుండి కాపాడి మొత్తం అరబ్బు నేలపై కంత్రిగాళ్ళ భరతం పట్టి శాంతి తంత్రి నినదించేలా చేశారు. ఇదంతా అల్లాహ్ కృప తర్వాత అబూ బకర్ (ర) గారి బలమైన విశ్వాసం, అశేష ధైర్య సాహసాల వల్లనే సాధ్యమయిందన్నది విస్పష్టం.

**– మక్కా మదీనాలను హిజాజ్ అంటారు.**
**ఇస్లాం స్వీకరించిన మీదట వెనుతిరగటాన్ని ఇర్తిదాద్ (ధర్మభ్రష్టత) అంటారు.**

**3) ఖుర్‌ఆన్ సమీకరణ:** యమామా యుద్ధంలో ఖుర్‌ఆన్ కంఠస్థం చేసుకున్న ఓ పెద్ద సమూహం షహీద్ అయినట్టు ఇతర యుద్ధాల్లో సయితం వీర మరణం పొందుతూ ఉంటే ఖుర్‌ఆన్ సమీకర కష్టమవు తుందని భావించిన హజ్రత్ ఉమర్ (ర) ఖుర్‌ఆన్‌ను ప్రవక్త (స) వారి సహాబాలు ఉండగానే ఓ చోట సమీకరించవలసిందిగా హజ్రత్ అబూ బకర్ (ర) గారికి సలహా ఇచ్చారు. ఆయన సలహాను స్వీకరించిన హజ్రత్ అబూ బకర్ (ర) గారు, మహా ప్రవక్త(స) వారిపై అవతరించే దివ్యావిష్కృతిని లిఖించేవారిలో ప్రముఖులయిన హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (ర) గారికి ఈ కీలక బాధ్యత అప్పగించారు.


మహా ప్రవక్త (స) వారు సజీవంగా ఉన్నప్పుడే ఖుర్‌ఆన్ అనేకమంది సహాబాల గుండెల్లో భద్రంగా ఉండేది. అలాగే అనేక వస్తులపై లిఖిత పూర్వకంగా కూడా భద్రంగా ఉండేది అన్న విషయం గమనార్హం. అయితే ఓ గ్రంథ రూపంలో ఉండేది కాదు. హజ్రత్ జైద్ (ర) గారు భద్రపరచబడిన వివిధ ప్రతులను ప్రోగు చేసి సహాబాలందరిలో సమక్షంలో, వారి పర్యవేక్షణలో వాటిని గ్రథ రూపం ఇచ్చారు. హజ్రత్ అబూ బకర్ (ర) గారు ఇతర సహాబాను సంప్రదించి వారి సలహా మేరకు ఆ గ్రంథాన్ని మస్హఫ్ అని నామకరణం చేశారు. ఆయన బ్రతికున్నంత వరకు ఆ గ్రంథం ఆయన దగ్గరే ఉంది. తర్వాత ద్వీతీయ ఖలీఫా ఉమర్ (ర) గారి దగ్గర. హజ్రత్ ఉమర్ (ర) గారు తన మరణానికి కొన్ని రోజుల ముందే ఆ గ్రంథాన్ని తన కూతురు మరియు ప్రవక్త (స) వారి సతీమణి అయిన హజ్రత్ హఫ్సా (ర) గారికి అప్పగించారు. ఎందుకంటే హజ్రత్ అబూ బకర్ (ర) గారిలా ఆయన తన మరణానికి పూర్వం ఫలానా వ్యక్తి ఖలీఫా అవుతారు అని ప్రకటించ లేదు గనక. ఖలీఫాను ఎంపిక చేసుకునే బాధ్యత ఆయన (ర) ఒక బృందానికి అప్పజెప్పారు. తర్వాత వారి ఏకాభిప్రాయంతో హజ్రత్ ఉస్మాన్ (ర) గారిని ఖలీఫాగా ఎన్నుకోవడం జరిగింది.

## ప్రశ్నలు

**1) అబూ బకర్ (ర) గారు అనితర సాధ్య ధైర్యసాహసాలతో ధర్మభ్రష్టులతో తలపడ్డారు. పాఠం నుండి దీనికి ఆధారం చూపండి?**
**2) అస్వద్ అన్సీ, ముసైలమా కజ్జాబ్, తులైహా అసదీ మరియు సజాహ్ – వీరు ఎవరు? వారి పర్యవసానం ఏమయింది?**
**3) యమామా యుద్ధం అని దేనిని అంటారు? దాని ఫలితం ఏమిటి?**
**4) అబూ బకర్ (ర) ఖుర్‌ఆన్‌ను ఓ చోట సమీకరించారు. దానికి కారణం చెప్పండి? ఖుర్‌ఆన్ సమీకరించిన విధానాన్ని పేర్కొనండి?**
**5) అబూబకర్ (ర) నామకరణం చేసిన మస్హఫ్ గురించి మీకు తెలిసి సమాచారాన్ని తెలుపండి?**
**6) ఖిలాఫ్ బాధ్యతలను స్వీకరించిన తర్వాత అబూ బకర్ (ర) గారు మూడు ముఖ్యమయిన పనులు చేశారు. అవి ఏవి?**



2012.indd 17 10/9/12 12:30 PM



# స్ఫూర్తి - సమయస్ఫూర్తి

మహా ప్రవక్త ముహమ్మద్ (స) నిలువెల్లా కారుణ్యం. ఆయనలో దయాగుణం, క్షమా గుణం, సంస్కారం, మర్యాద, మృదుత్వం, వాత్సల్యం, నిజాయితీ,సచ్ఛీలత, సత్యసంధత, సౌమ్యం, దాతృత్వం, ప్రేమ, జాలి సంపూర్ణంగా మూర్తీభ వించి ఉండేవి. ఖుర్‌లో ఇలా ఉంది: **"(ఓ ముహమ్మద్!) నిశ్చయంగా నీవు మహోన్నత శీలశిఖర అగ్ర భాగాన్ని అధిరోహించి ఉన్నావు". (నూన్: 4)** ఏ సత్యసంధుని (సాదిఖ్) గురించయితే ఆయన సతీమణి, విశ్వాసుల మాత హజ్రత్ ఆయిషా(ర) **"ఆయన గుణగణాలు ఖుర్‌ఆన్‌కు దర్పణం వంటివి"** (ముస్లిం) అని చెప్పారో....

ఏ సచ్ఛీలుని (అమీన్) గురించి ఆయన ప్రభువు **"నిశ్చయంగా మేము నిన్ను (ఓ ప్రవక్తా!) సమస్త లోకాల పాలిట మూర్తీభవించిన కారు ణ్యంగా చేసి పంపాము"** (అన్బియా: 107) అని కితాబు ఇచ్చాడో, ఏ ప్రవక్తల అధినాయకుని (సయ్యిదుల్ అన్బియా)పై **"చదువు"** అన్న పదంతో దివ్యవాణి అవతరించిందో, ఏ ఆదరణకర్త (అహ్మద్, ఫార్‌ఖలీత్) గురించయితే దైవ ప్రవక్తలు,ఆకాశ గ్రంథాలన్నీ గళ మెత్తి భవిష్యవాణులు విన్పించాయో, ఏ అల్లాహ్ నేస్తం (ఖలీలుల్లాహ్) సహచర్యం కోసం ఓ బాలుడు తన తల్లిదండ్రుల్ని సయితం వదులుకోవడానికి సిద్ధమయ్యాడో,ఏ స్వేచ్ఛాప్రదాత (ఇబ్నుల్ అవాతక్) అయితే సఫా పర్వతంపై నిలబడి **"మీ అందరి ఆరాధ్య దైవం ఒక్కడే- లా ఇలాహ ఇల్లల్లాహ్ అని పలకండి, అరబ్బు, అరబ్బేతర రాజ్యాలు మీ వశమవుతాయి, మీ సకల సమస్యలకు సంపూర్ణ పరిష్కారం లభిస్తుంది. మీరు ఇహపరాలసఫలీకృతులవుతారు"** అని ఘంటాపథంగా ప్రకటించారో,ఏ క్రాంతికారుడు(మాహి) అయితే - బద్ర్ రణభూమిలో సయితం చేతిలో కరవాలం పట్టుకోవడానికి బదులు తన నొసటను దైవ సన్నిధిలో వాల్చి దీనాతిదీనంగా **'మానవ జాతి ముక్తి' కోసం వేడుకున్నారో,** ఏ (అగ్రజులు) హాషిర్ అయితే ప్రియాతి ప్రియమయిన మక్కా నగరాన్ని వదలిపోవడానికి కారకులయినవారు యుద్ధ ఖైదీలుగా పట్టుబడి వచ్చినప్పుడు గౌరవాదరణలతో సాగనంపారో,ఏ సత్పురుడు, సంపూర్ణుడయితే (ఆఖిబ్) మక్కా విజయం లభించిన సందర్భంగా కృతజ్ఞతాభావంతో, తలను వంచి, నుదురు మాటి మాటికీ ఒంటె మూపురానికి తగులుతుండగా అత్యంత నిరాడంబరతతో మక్కాలో ప్రవేశించారో, ఏ ధృవీకరణకర్త(ముఖ్ఫీ) అయితే రేయింబవళ్లు తన చావు ప్రణాళిలు వేసేవారిని, తన బాబాయిను చంపి గుండె కాయను కరకర నమిలిన కసాయి వారిని కనికరించి వదిలేశారో, ఏ ప్రక్షాళనకర్త (ముజక్కి) అయితే కాళ్ళు ఉబ్బి పోయేంత సుదీర్ఘ ప్రార్థనలు చేస్తే, స్వయంగా ఆ సర్వేశ్వరుడే (ఓ ముహమ్మద్!) **"నిశ్చయంగా నువ్వు ఒక్కోసారి మూడింట రెండు వంతుల రాత్రికంటే కొంచెం తక్కువ, ఒక్కో సారి సగం రాత్రి, ఒక్కోసారి మూడింట ఒక వంతు రాత్రి ఆరాధనలో నిలబడుతున్నావని నీ ప్రభువుకు తెలుసు"** అని కితాబు ఇచ్చాడో, ఏ సాక్షి (షాహిద్) మరియు పూర్తి అరబ్బుకి అధినాయకుని ఇంట్లోనయితే ఆయన పరమపదించిన నాటికి దీపం వెలిగించడానికి నూనె లేదో, ఏ శుభ వార్త విన్పించేవారి (ముబష్షిర్) కుటుంబీకులయితే రోజులు, వారాలు, నెలల తరబడి ముప్పూటలా భోంచేసి ఎరుగరో, ఏ భయపెట్టేవారయితే (నజీర్) **'లేదు'** అన్న మాట ఒక్క 'లా ఇలాహ ఇల్లల్లాహ్' లో తప్ప చెప్పి ఎరుగరో, ఏ ప్రబోధకుని (దాయీ) పట్లయితే ఆయన సహచరులు అమిత ప్రేమాభిమానాలు కనబర్చారో, ఏ దీపశిఖామణి (సిరాజ్ - మునీర్) వుజూ నీళ్ళను, చెమటను, రక్తాన్ని భూమి మీద పడకుండా దాచుకునే వీరాభిమానులుండేవారో, ఏ వాత్సల్యమూర్తి (రవూఫ్) అయితే దారిన నడిచి వెళుతుంటే చెట్లు సయితం సగౌరవంగా సలామ్ చెప్పేవో, ఏ దయాహృదయుడి (రహీమ్) తోనైతే పశువులు సయితం వాటి గోడుని చెప్పుకుని విలపించేవో, ఏ విశ్వసనీయుని (ముతవక్కిల్ ) విరహావేదనతో చెట్లు సయితం ఎక్కి ఎక్కి ఏడ్చేవో, ఏ ముస్తఫా అయితే ధాన్య, ధన రాసుల్ని ప్రజలలకు పంచేసి, అవసరం కోసం వచ్చిన గారాల పట్టి ఫాతిమా (ర)ను **"33సార్లు సుబ్హానల్లాహ్, 33 అల్‌హమ్దు లిల్లాహ్, 33 సార్లు అల్లాహు అక్బర్, 1 సారి లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు లహుల్‌ముల్కు వలహుల్‌హమ్దు వహువ అలా కుల్లి షైయిన్ ఖదీర్ చదువుకో, అది నీ రోజంతటి శ్రమ నుండి ఉపశమనం కలిగిస్తుంది"** అని సాగనంపారో, ఏ ముజ్‌తబా అయితే అతిథి మర్యాదలు ఘనంగా చేయడమే కాక, ఆ అతిథి మహారథుడు చేసిన




2012.indd 18 10/9/12 12:30 PM

నిర్వాకాన్ని ఎవ్వరికి చెప్పకుండా తన స్వహస్తాలతో అతని మలినాన్ని శుభ్ర పర్చారో, ఏ నిరక్షరాసి (ఉమ్మీ ) అయితే అలవాటు ప్రకారం తలపై చెత్త పడలేదేమిటి? చెత్తపోసే వ్యక్తికి ఏమయిందోనని కలత చెంది పరామర్శించడానికి అతని ఇంటి తలుపు తట్టారో, ఏ పాపరహితులయితే (మాసూమ్) అయితే దారమ్మిడి తనను బండ బూతులు తిట్టే ఓ పెద్దమ్మ బరువు ఎంతో ఓపిగ్గా మోసుకెళ్ళి ఆమె గమ్యానికి చేర్చి, **'ఎవరు నాయనా నువ్వు?'** అని ఆ పెద్దమ్మ అడిగితే – **'అవ్వా! ఏ వ్యక్తికయితే దారి పొడుగునా నీవు తీట్ల పురాణం విన్పించావో తను నేనే'** అని ఎంతో వినయంగా చెప్పారో, ఏ ఖాసిమ్ అయితే మెడలో త్రాడేసి బిగించి చంపాలనుకున్నా వారికి సన్మార్గం చూపించమని ఆ సర్వేశ్వరుని సన్నిధిలో వేడుకున్నారో, ఏ వాలిద్ (తండ్రి) ఆవేదన చూసి విశ్వకర్త సయితం విస్మయం చెంది **"(ఓ ముహమ్మద్!) ఒకవేళ ఈ జనులు ఈ మాటను (దివ్యవాణిని) విశ్వసించక పోతే నువ్వు వారి వెనుదుఃఖంతో కుమిలి పోతూ నీ ప్రాణాలు పోగుట్టుకుంటావా ఏమి?"** అని ఓదార్చాడో, దైవ ప్రవక్తల పరంపరను పరిసమాప్తంగావించిన ఏ వ్యక్తి (ఖాతముల్ అన్బియా వర్రుసుల్) పవిత్ర జీవితాన్ని స్వయంగా ఆ సత్య దైవమే **"(ఓ ముహమ్మద్!) నీ ఆయుష్షు సాక్షిగా!"** అని ప్రమాణంగా తీసుకున్నాడో, ఏ నరాశంస హృదయాన్ని,నేత్రాన్ని, మాటని, బాటని, నడకని, నడవడికని గురించి స్వయంగా అల్లాహ్ జమానతు తీసుకోవడమేకాక, **"ఆయన జీవితంలో అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసించే వారి కోసం అత్యుత్తమ ఆదర్శం ఉందని, ఆయన (స) అనుసరణే దైవ ప్రేమకు సోపానమని, ఆయన (స) అయిష్టతే దైవాగ్రహానికి కారణభూతమ"**ని చెప్పాడో,అటువంటి మహోన్నత శీల శిఖరం తన ప్రత్యర్థులతో కఠినంగా వ్యవహరించారని, అభిమానం, అనురాగం ఆయనకు ఆమడ దూరంలో ఉండేదని, ఆయనది కఠిన హృదయం అని ప్రచారం చేయడం, ఆయన తీవ్రవాద స్వభావం గలవారనే ధోరణిలో ఆయన కార్టూన్లు గీయటం, చిత్రాలు తీయడం మానవతే సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం. అట్టి దుష్ట స్వభావులు ఎంత మంది ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రవక్త (స) వారి కీర్తి పెరుగుతుందేగానీ తగ్గదు అనడానికి ప్రతి ఏటా ప్రపంచ నలుమూలల నుండి హజ్ కోసం తరలి వచ్చే జనసంద్రమే సజీవ సాక్షి! ఇక కుత్సిత మతుల విషయంటారా? వారందరికి అల్లాహ్ ఒక్కడే సరిపోతాడు: **"(ఓ ముహమ్మద్!) నిన్ను పరహసిం చేవారి సంగతి చూసుకోవడానికి మేమే చాలు".** (అల్‌హిజ్ర్: 95)



## మన తక్షణ కర్తవ్యం ఏమిటి?

శాంతికి శత్రువులు ఇటువంటి చేష్టల ద్వారా ముస్లిం జన సమూహ సహనానికి అగ్ని పరీక్షే పెడుతున్నారు. ప్రవక్త (స) వారిని తమ, తన మాన, ధనాలకన్నా ఎక్కువగా అభిమానించే కొందరి తొందరపాటు చర్యల్ని ప్రపంచానికి చూపించి **– 'ఇస్లాం, ముస్లింలంటే ఇదే'** అని నమ్మబలకడానికి వేసిన ఎత్తుగడలలో భాగమే ఇటువంటికవ్వింపు చేష్టలు. నేడు మానవ సమాజం ఎదుర్కొంటున్న సకల సమస్యలకు పరిష్కారంగా వేదిక మీదికి వస్తున్న ఇస్లాం అఖండ జ్యోతిని అరచేతో ఆపాలని విఫల ప్రయత్నం చేస్తున్నారు. 2030వరకు ముస్లింల సంఖ్య 3 వందల కోట్లకు చేరుకునే అవకాశం ఉందనే అంచనాలతో భయపడుతూనే వారిని ఎన్ని విధాలుగా వీలయితే అన్ని విధానాలను అవలంబించి సంహరించేందుకు కుయుక్తులు పన్నుతున్నారు, కొన్ని చోట్ల వారి ఎత్తుగడలు ఫలిస్తున్నాయి కూడా.
ఇట్టి క్లిష్ట స్థితిలో మనం తీవ్ర భావావేశంతో విజృంభించడం అనేది వారి చదరంగంలో పావులుగా మారడమే అవుతుంది. కాబట్టి ప్రవక్త (స) వారి పవిత్ర జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకునే మనం సమయస్ఫూర్తిని ప్రదర్శిస్తూ యుక్తితో వ్యవహరించాల్సి ఉంది. పెద్ద ఎత్తున ప్రవక్త మహనీయుల పవిత్ర జీవితం గురించి ప్రపంచానికి పరిచయం చేయాల్సి ఉంది.బ్లాగులు, వెబ్‌సైట్లు, దిన, వార, మాస పత్రికలు, డివిడీల మాధ్యమంతో 'ఇస్లాం అంటే పరిష్కారమే గానీ సమస్య కాదు, కాజాలదు' అని తెలిజేయాల్సి ఉంది.అలాగే అంతర్జాతీయ స్థాయిలో దైవ ప్రవక్తలపట్ల అనుచితంగా వ్యవహరించేవారిని కఠినంగా శిక్షించేలా చట్టం తీసుకువచ్చేందుకు అవిరళంగా శ్రమించాల్సి, పోరాడాల్సి ఉంది. చివరిగా ప్రస్తుత ప్రతికూల పవనాలను చూసి నిరాశకు గురికాకూడదు. ఆ విషయానికొస్తే నిరాశ చెందటం విశ్వాసికి శోభించని విషయం.ప్రస్తుతం మనం ఎదుర్కొటున్న సమస్యల్లో ఖచ్చితంగా అల్లాహ్ మేలు పెట్టి ఉంటాడని మనం బలంగా నమ్ముతూనే, మన క్రియా జీవితం ప్రవక్త (స) వారి పవిత్ర జీవనానికి ప్రతిబింబంగా ఉండేలా అహర్నిశలు పరిశ్రమించాలి. మనం మారాలి, మన ప్రవర్తన మారాలి, మారుతూనే ఉండాలి. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు; **"ఈ పెద్ద అపనిందను కల్పించి తెచ్చింది కూడా మీలో ని ఒక వర్గమే. మీరు దీనిని మీ పాలిట కీడుగా భావించకండి. పైగా ఇది మీ కొరకు మేలైనదే. కాకపోతే (ఈ కుట్రలో భాగస్తులయిన) వారిలో ప్రతి ఒక్కరికీ వారు సంపాదించిన దాన్ని బట్టి పాపం లభిస్తుంది. మరి వారిలో చాలా పెద్ద పాత్రను పోషించిన వాడికి మాత్రం మహా శిక్ష పడుతుంది".** (అన్నూర్: 11)






2012.indd 19 10/9/12 12:31 PM

# నెలవంక ఉత్తరాలు

# మా ధర్మాన్ని సాధించలేరు

ఈ మధ్య కాలంలో **'ఇస్లామిక్ తీవ్రవాదం'** అని న్యూస్ ఛానళ్లు, పేపర్లు పదే పదే చెప్పడం మనం గమనిస్తాము. అగ్రరాజ్యాలు ఎలా చెబితే అలా వ్రాసేస్తున్నారేగానీ, అసలు ఇస్లాంకి మరియు తీవ్రవాదానికి ఏమిటి సంబంధం? అని ఒక క్షణమయినా ఆలోచించరెందుకు? ఇన్ని శతాబ్దాలుగా శాంతిని బోధించిన ఇస్లాం అకస్మాత్తుగా ఓ 20, 30 సంవత్సరాల నుంచి తీవ్రవాదాన్ని ఎలా బోధిస్తుందంటారు? శతాబ్దాల తరబడి నేర చరిత్ర ఎవరు కలిగి ఉన్నారో, ద్వంద్వ నీతి, నీచ ప్రవృత్తి ఎవరి అంతర్భాగాలో లోకానికి తెలియదా, లోకులు ఎరుగరా? చిన్నా చితకా విషయాలకు పరువునష్ట దావా వేసుకునే అనుమతి ఉన్న దేశాలలో సయితం 170 కోట్ల ప్రజల పరువుకి, ఆత్మాభిమానానికి, విశ్వాసానికి సంబంధించిన విషయంలో శాంతియుతంగా కనీసం నిరసనలు తెలుపడానికి సయితం అనుమతి లేకపోవడం ఎంతటి దారుణమైన విషయమో, 170 కోట్ల మంది ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాన్ని ఛానెళ్లు, న్యూస్ పెపర్లు ప్రధాన్యత ఇవ్వకపోవడం ఎలాంటి కుటిల నీతికి ప్రతీకో వివేచనాపరులు ఆలోచించాలి.

శిలువ క్రూసెడుల తర్వాత నుండి ఊపందుకున్న ఈ విమర్శాస్త్రాలు నాలుగు మౌలిక లక్ష్యాలతో నేటికీ కొనసాగుతున్నాయి. 1) ఇస్లాం ధర్మాన్ని ప్రమాదకారిగా చిత్రీకరించడం. 2) ఇస్లాం ధర్మాన్ని పరిపూర్ణం గావించేందుకు అల్లాహ్ తరఫు నుంచి అరుదెంచిన అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స) వారిని అనుమానాస్పద వ్యక్తిగా చిత్రీకరించడం. 3) సర్వ మానవాళి మార్గదర్శనార్థం అవతరించి అంతిమ దైవగ్రంథాన్ని సమస్యాత్మక గ్రంథంగా పేర్కొనడం. 4) ఇస్లాం ధర్మ అవలంబీకుల్ని ఉగ్రవాదులుగా, క్రూరులుగా అభివర్ణించడం.


ఉగ్రవాదులంటున్నాయి అగ్రరాజ్యాలు
శాంతి తంత్రి నినదించే వాళ్ళను
ద్రోహులంటున్నాయి మతోన్మాద శక్తులు
దేశవిముక్తి కోసం ప్రాణాలర్పించినవాళ్లను
కల్లరులంటున్నాయి కుటిల ఛానళ్లు
కటిక నిజాలు పలికేవాళ్లను

ఎందుకు చూపుతారు జాలి!
అపరాధులపై కురిపించుకోండి మీ జాలిని.
విశ్వాసులు మాత్రం కోరుకునేది న్యాయాన్ని.

తుఫానులకు జడిసే జీవన్మృతులము కాము మేము
తుఫానులతో నడిచే చైన్యమూర్తులము మేము
ముళ్ళని కాదు; గులాబీని చూసే ఆశావాదులము మేము

మా ఆస్తిని హరించినా
మా రక్తాన్ని చిందించినా
మా ఆత్మను బాధించలేరు
మా ధర్మాన్ని సాధించలేరు.

– నూరా తబస్సుమ్



## రానున్నది రాన్నుది లెక్కల ఘడియ

రానున్నది రానున్నది లెక్కల ఘడియ
నీ లెక్కలను చూసుకునే ఆఖరి ఘడియా
అల్లాహ్‌ను విశ్వసించేవానికి మేలు
తిరస్కారులందరికి తీరని కీడు

"రానున్నది"

నీ పుట్టక తుచ్ఛమైన బిందువు కాదా
నీ తల్లి గర్భంలో నిలువ లేదా
ఎన్ని దశలలో నిన్ను సరి చేసెను
ఎంత చక్కని రూపం నీకిచ్చెను

"రానున్నది"

ఏకేశ్వర వాదం వినియుంటివి
దైవజనులెందరో చెప్పియుంటిరి
నిర్లక్ష్య వైఖరిని కనబరచితివా
తిరస్కారుల సరసన చేరి పోతివా

"రానున్నది"

సృష్టికర్తను మరచి సృష్టిని కొలచి
నీవు చేసిన వాటికి నీవే మ్రొక్కి
నిజమైన దైవాన్ని మరచితివా
ఘోరమైన పాపానికి ఒడిగడితివా

"రానున్నది"

మన కొరకు ప్రవక్త అరుదెంచెను
కరుణామృతాల్ని మనపై కురిపించెను
కలిమా పరిళాల్ని లోకానికి పంచెను
లోకకర్తను గురించి తెలియజేసెను

"రానున్నది"

విశ్వసించి ఇస్లాం స్వీకరించవా
దేవుడొక్కడని నీవు సాక్ష్యమివ్వవా
మరణించిక ముందే నీ మనస్సు మార్చుకో
ఆ స్వర్గ వనములో చోటు చూసుకో

"రానున్నది"

కుడి చేతిలో వచ్చిందా కర్మల పత్రము
అదే నీ పాలిట అసలు భాగ్యము
అపురూపమయినది ఆలోకము
దైవదర్శనంతో జీవితం అపును ధన్యము

"రానున్నది"

– ముహమ్మద్ ఇనాయతుల్లాహ్ (జఫ్రో)



2012.indd 20 10/9/12 12:31 PM

# మీరెప్పుడైనా ఆలోచించారా?






రంగులు వేరయినా, భాషలు వేరయినా, సంస్కృతులు వేరయినా, సంప్రదాయాలు వేరయినా, ప్రాంతాలు వేరయినా విశ్వ వ్యాప్తంగా నివసిస్తున్న 170 కోట్ల మందిని ఏక తాటిపైకి తీసుకొచ్చిన ఆ అద్భుత శక్తి ఏమిటో, మీరెప్పుడయినా ఆలోచించారా?




2012.indd 21 10/9/12 12:31 PM

# ఈయన గురించి మీరు తప్పక తెలుసుకోవాలి.



"నేడు లక్షలాది మానవుల హృదయాలను నిర్బంధ్యంగా వశ పరచుకున్న ఆ ఉత్తమ వ్యక్తి గురించి తెలుసుకోగలిగాను. ఆ కాలపు జీవన ఘంథాలో ఇస్లాంకు ఓ స్థానాన్ని సాధించి పెట్టింది కత్తి కాదని నాకు గట్టి నమ్మకం కుదిరింది; కేవలం ప్రవక్త **(ముహమ్మద్)** చూపిన నిరాడంబరత, త్యాగ నిరతి, వాగ్దాన పాలన పట్ల శ్రద్ధ, మిత్రులు సహచరుల పట్ల అమితమయిన అంకిత భావం; స్థిర చిత్తం, ఆయనలోని నిర్భీతి, దైవం పట్ల, తన ధ్యేయం పట్లనూ అచంచల విశ్వాసం - సకల అవరోధాలను అధిగమించింది కేవలం ఇవే కాని కత్తి కాదు.".


(యంగ్ ఇండియా)





"ప్రారంభ కాలపు మూలగ్రంథాలు, ఆయన్ని **(ముహమ్మద్‌ను)** విశ్వసనీయుడైన వ్యక్తిగా, సత్య సంధుడయిన మనిషిగా పరిచయం చేస్తాయి. అదే విధంగా నిజాయితీపరులు, సత్యసంధులయిన ఇతర వ్యక్తుల గౌరవాన్ని, విశ్వసనీయతను ఆయన చూరగొన్నాడనీ చెబుతున్నాయి". (ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా వొల్. 2)



"తత్వవేత్త, వక్త, ప్రవక్త, శాసనకర్త, సేనాధినాయకుడు, భావాల (హృదయాల) విజేత, హేతుబద్ధమయిన నమ్మకాల ప్రస్థాపకుడు, విగ్రహాలు లేని భక్తి తత్వాన్ని స్థాపించినవాడు, 20 ప్రాపంచిక సామ్రాజ్యాల స్థాపకుడు, ఓ ఆధ్యాత్మిక సామ్రజ్య వ్యవస్థాపకుడు - ఆయనే **ముహమ్మద్.** మానవ గొప్పతనాన్ని కొలిచే సకల కొలబద్ధల రీత్యా - ఇతనికంటే గొప్పవాడనదగిన మనిషి మరొకడెవడయినా ఉన్నాడా? అని గట్టిగా అడగవచ్చు". (లామార్టిన్)



'ఏ వ్యక్తుల జీవితాలు, సందేశాల వివరాలు కథలుగా రూపాంతరం చెందాయో, చారిత్రకంగా చూస్తే వీరిలో ఎవ్వరూ తమ ధ్యేయాన్ని **ముహమ్మద్** సాధించిన దానిలో పదో వంతు కూడా సాధించలేకపోయారు. ఆయన సలిపిన కృషి అంతా కేవలం ఒకే ఒక్క ధ్యేయం కొరకే. మానవులంతా ఒకే దేవుని ఆరాధన ఆధా రంగా, నైతికకోన్నతినిచ్చే నియమాల ఆధారంగా ఏకం కావాలన్నదే ఆయన ధ్యేయం. ముహమ్మద్ అయినా, ఆయన అనుయాయులయినా ఎప్పుడూ ఆయన దేవుని కుమారుడనిగానీ, దేవుని అవతారమనిగానీ, దైవాంశ సంభూతుడనిగాని ప్రకటించ లేదు. ఆయన్ని నాడయినా, నేడయినా కేవలం దైవం ఎన్నుకున్న సందేశహరుని (మానవుని)గా మాత్రమే భావిస్తారు".(ప్రొ హర్‌గ్రోన్జే)




'ప్రపంచంలోని అత్యంత ప్రతిభావంతులు, భ్రూవవంతులు అయిన వ్యక్తుల జాబితాలో తలమానికంగా నేను **ముహమ్మద్**ను ఎన్నుకోవడం కొందరు చదువరులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తే మరికొందరు దాన్ని ప్రశ్నించనూ వచ్చుకాని మానవ చరిత్రలో నిత్యమూ ప్రాపంచిక ధార్మిక స్థాయిల్లో అత్యుత్తమంగా విజయం సాధించిన మనిషి ఆయన ఒక్కడే". (మికాయిల్ హెచ్.హార్డ్)



"నేను పలుసార్లు ఇస్లాంలోని (ఏ ఇతర మతాల్లో, సమాజాల్లో) కానరాని ఈ సమానత్వం, ఏకత్వం మూలంగా ప్రభావితురాలినయ్యాను. ఇది మనిషి అంతర్నిరణ ద్వారా సోదర భావాన్ని సృజిస్తుంది". (ఐడియల్స్ ఆప్ ఇస్లాం)

"ఈయన్ని **(ముహమ్మద్‌ని)** మానవాళి రక్షకునిగా అభివర్ణించవలసి ఉంటుంది. ఆయనలాంటి ఓ వ్యక్తి ఆధునిక ప్రపంచాన్ని నిరంకుశంగా పరిపాలిస్తే అతను దీని సమస్యల్ని పరిష్కరించడంలో విజయం సాధించి తద్వారా ప్రపంచానికి నేడు అన్నింటికన్నా అధికంగా కావలసిన శాంతి, స్థుస్థిరతలను, సంతోషాల ను పంచి పెట్టగలడని నా దృఢ విశ్వాసం". (జార్జ్ బెర్నాడ్‌షా)

